# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గురువారం 12 జూన్ 2025


### దొంగతనాల నివారణలో

## సీసీ కెమెరాల ఏర్పాటు కచ్చితంగా ఉండాలి

మైదుకూరు, జూన్ 11, ప్రభాతవార్త:



బ్యాంకుల దగ్గర దొంగతనాల నివారణ చర్యలలో భాగంగా మైదుకూరు పట్టణం లోని అన్ని బ్యాంకు బ్రాంచ్ ల మేనేజర్ లతో ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మైదుకూరు అర్బన్ కె.రమణా రెడ్డి,ఆధ్వర్యంలో మీటింగ్ ఏర్పాటు చేసి బ్యాంకుల దగ్గర ఖచ్చితంగా సెక్యూరిటీని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఏటీఎం ల దగ్గర ఇన్విజిబుల్ కెమెరాలు ఏర్పాటు యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. పట్టణం లో మద్యం తాగి వాహనాలు నడిపే ఇద్దరి పై కేసు నమోదు చేశారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేసి, రికార్డ్స్ తనిఖీ చేసి కొత్త నెంబర్ ప్లేటు తగిలించుకున్న తరువాత కౌన్సిలింగ్ చేశారు.

### నేడు ఇళ్లపై సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుపై

## అవగాహన సదస్సు

రాజంపేట అర్బన్, జూన్ 11 ప్రభాతవార్త

ప్రధానమంత్రి సూర్య యోజన పథకం కింద సోలార్ ప్యానల్ ఇళ్లపై ఏర్పాటు చేసుకునేందుకు ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు విద్యుత్ శాఖ ఈఈ రాజశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ప్రధాని రహదారిలోని ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో ప్రజల కోసం ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 10:30 కు ఈ సదస్సు ప్రారంభమవుతుందని చెప్పారు. అలాగే మధ్యాహ్నం మూడు గంటలకు నందలూరు అరవపల్లి లోని ఆర్ ఎస్ రోడ్డులో ఆర్ బి బంగ్లా పక్కన ఈ సదస్సులు నిర్వహించనున్నట్లు చెప్పారు.ఇందులో విద్యుత్ వినియోగదారులు పెద్ద ఎత్తున పాల్గొని సోలార్ విద్యుత్ పై ఉన్న సందేహాలను తీర్చేందుకు ఈ సదస్సు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ, నెడ్ క్యాప్ సోలార్ విభాగం సిబ్బంది కూడా పాల్గొంటున్నారని విద్యుత్ శాఖ ఈ ఈ తెలిపారు.

# విజిల్ ఉన్న నేతలతోనే రాష్ట్రమైనా, దేశమైనా అభివృద్ధి

- రాష్ట్రంలో పరుగులు తీస్తున్న రైల్వే అభివృద్ధి పనులు
- గుంతకల్లు డివిజన్లోనే 480 కోట్లతో అభివృద్ధి పనులు
- రాష్ట్ర క్రీడల,రవాణా శాఖ మంత్రి ఎం.రాంప్రసాద్ రెడ్డి
- 28.51 కోట్లతో రాజంపేట రైల్వే స్టేషన్ అభివృద్ధి
- ఇన్చార్జి డిఆర్ఎమ్ సుధేష్ణ సింగ్ వెల్లడి



రాజంపేట రైల్వే స్టేషన్ పరిశీలిస్తున్న రాష్ట్ర మంత్రి రాంప్రసాద్ రెడ్డి, జగన్ రాజు



సంపర్క్ క్రాంతి ఎక్స్ప్రెస్ రైలు జెండా ఊపి ప్రారంభిస్తున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి



జగన్మోహన్ రాజును సన్మానిస్తున్న రైల్వే ఏడిఆర్ఎం సుధాకర్

రాజంపేట అర్బన్, జూన్ 11 ప్రభాతవార్త

విజన్ ఉన్న నాయకులతోనే దేశమైనా ,రాష్ట్రమైనా అభివృద్ధి జరుగుతుందని అలాంటి వారికే పట్టం కట్టాలని రాష్ట్ర రవాణా, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రామ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలో దేశంలో రైల్వే రేఖలు మారిపోయాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవతో రైల్వే పరంగా రాష్ట్రంలో 9500 కోట్లతో అభివృద్ధి పనులు జోరుగా జరుగుతున్నాయన్నారు. పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రమైన రాజంపేటలో దేశ రాజధాని ఢిల్లీకి వెళ్లే హజ్రత్ నిజాముద్దీన్ ఏ.పి.సంపర్క్ క్రాంతి ఎక్స్ప్రెస్‌కు రాజంపేటలో స్టాపింగ్ ఏర్పాటు చేయడంతో బుధవారం మంత్రి రాంప్రసాద్ రెడ్డి జెండా ఊపి రైలు ప్రారంభించారు. అనంతమైన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ విజన్ ఉన్న నేతకు, పార్టీకి ఓటు వేయాలని రాజంపేటకు సంపర్ క్రాంతి ఎక్స్ప్రెస్ రైలు స్టాపింగ్ రావడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు ఇక నుంచి ఢిల్లీకి వెళ్లాలంటే ఇక్కడికి ప్రజలు తిరుపతికి కడపకు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. సంపర్ క్రాంతి ఎక్స్ప్రెస్ రైలు ఇక్కడ ఆగేందుకు కృషి చేసిన జిల్లా బిజెపి నాయకులకు టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో రైల్వే అభివృద్ధి పనులు పరుగులు తీస్తున్నాయని అన్నారు.తిరుపతి రైల్వే స్టేషన్ అభివృద్ధి ఎయిర్ పోర్టులను తలదన్నే రీతిలో 500 కోట్ల పైబడి వ్యయంతో జరుగుతుందన్నారు.

గతంలో ఉత్తరాది రాష్ట్రాలకే పరిమితమైన రైల్వే అభివృద్ధి, కొత్త లైన్లు ,కొత్త రైళ్లు నేడు దక్షిణ భారతదేశంలో కూడా ఊహించని రీతిలో అభివృద్ధి జరుగుతుందంటే అందుకు కారణం ప్రధాని మోడీ దార్శనికత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవ ప్రధాన కారనమన్నారు. విజన్ ఉన్న నేతలు ఎక్కడ ఉంటే అక్కడ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. విజన్ ఉన్న వారికే ఓటు వేసి మ రింత అండగా నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గుంతకల్లు రైల్వే డివిజన్లో 450 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.

ఈ సమావేశంలో గుంటూరు డిఆర్ఎమ్, గుంతకల్లు ఇన్చార్జి డిఆర్ఎం సుధేష్ణ సింగ్ మాట్లాడుతూ రాజంపేట రైల్వే స్టేషన్ అభివృద్ధికి మొదటి విడత ఆరు కోట్లు కేటాయించి అభివృద్ధి పనులు చేపడం జరిగిందన్నారు. రెండో విడత మరో 22.57 కోట్ల నిధులు కేటాయించనున్నట్లు వెల్లడించారు. టిడిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్రాజు, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, రాష్ట్ర కార్య వర్గసభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు, గుంతకల్ రైల్వే ఎడిఆర్ఎం యు సుధాకర్, డిఒఎం పూర్ణచంద్రరావు, రాజంపేట రైల్వే స్టేషన్ ఎస్ఎస్ గోపినాథ్, నందలూరు ఎస్ఎస్ కమలాకర్, పలువురు బిజెపి, టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైల్వే అధికారులు బిజెపి, టిడిపి నాయకు లను ఘనంగా సన్మానించారు.

### అన్నమయ్య జిల్లాలో

## 20 మంది తాసిల్దార్లు బదిలీ

### రాజంపేట తాసిల్దార్ కు అడ్ హక్ పదోన్నతి

రాజంపేట అర్బన్, జూన్ 11 ప్రభాతవా ర్త

అన్నమయ్య జిల్లాలో 20 మంది తహసీల్దార్లను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి కడప జిల్లాలో ముగ్గురు తాసిల్దారులకు అడ్హక్ పదోన్నతి లభించింది. రాజంపేట తాసిల్దార్ గా పనిచేస్తున్న పీర్ మున్ని అద్హక్ పదోన్నతి ఇచ్చి ఇక్కడే నియమిస్తూ కలెక్టర్ ఉత్తరలు జారీ చేశారు. రాయచోటి కలెక్టరేట్లో పని చేస్తున్న డి శ్రావణిని ఇక్కడే సూపరిండెంట్ గా బదిలీ చేశారు. సుండుపల్లె తాసిల్దార్ ఎం దైవాధీనంను కలెక్టరేట్ కు బదిలీ చేశారు. పీలేరు తాసిల్దార్ ఎం భీమేశ్వరావును కలెక్టరేట్కు బదిలీ చేశారుగా. రామసముద్రం తాసిల్దార్ కే నిర్మలాదేవిని మదనపల్లి సపరేటర్ కార్లయంలో ఏవోగా బదిలీచేశారు. ఓబులవారిపల్లె తాసిల్దార్ బి శ్రీధర్ రావును రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం ఏఓగా బదిలీ చేశారు. నిమ్మనపల్లె తాసిల్దార్ కే అమర్నాథ్ ను రైల్వేకోడూరుకు బదిలీ చేశారు. రైల్వే కోడూరు లో పనిచేస్తున్న మహబూబ్ చాంద్ ను సుండుపల్లె తాసిల్దార్ గా బదిలీ చేశారు. నందలూరు తాసిల్దార్ పుల్లారెడ్డిని పుల్లంపేట బదిలీ చేశారు. సంబేపల్లిలో డిప్యూటేషన్ పై పనిచేస్తున్న ఎంవీ సుబ్రహ్మణ్యం రెడ్డి ని అక్కడే తాసిల్దార్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కలిగిరి తాసిల్దార్ ఎస్ మహేశ్వరి బాయ్ ని కళకడ తాసిల్దార్ గా బదిలీ చేశారు. కలెక్టరేట్లో తాసిల్దార్ గా పనిచేస్తున్న కే ఖాజాబీని వీరబల్లె తాసిల్దార్ గా బదిలీ చేశారు .గుర్రంకొండ తాసిల్దార్ శ్రీ శ్రీనివాసులను తంబళ్లపల్లె తాసిల్దార్ గా బదిలీ చేశారు. డిప్యూటేషన్ పై తాసిల్దార్ గా పనిచేస్తున్న కె రామాంజనేయును కురబలకోట తాసిల్దార్ గాబదిలీ చేశారు. కలెక్టరేట్లో తాసిల్దార్ గా పనిచేస్తున్న కే. కిషోర్ కుమార్ రెడ్డిని మదనపల్లె తాసిల్దార్ గా బదిలీ చేశారు. ఎర్రగుంట్ల లో తాసిల్దార్ పనిచేస్తున్న జె యామిని దేవికి పదోన్నతి ఇచ్చి ఓబులవారిపల్లె తాసిల్దార్ గా బదిలీ చేశారు.టిజిపిలో ఎస్డీసీగా పనిచేస్తున్న స్పందనను చిట్వేల్ తహసిల్దార్ గా బదిలీ చేశారు. మైదుకూరు తాసిల్దార్ జి అమరేశ్వరుని పదోన్నతి ఇచ్చి నందలూరు తాసిల్దార్ గా బదిలీ చేశారు. పెద్దమండెం తాసిల్దారుగా బి తేజస్విని నియమించారు.

# నేటి నుండి మోగనున్న బడి గంటలు

ఎడ్యుకేషన్ జూన్ 11 ప్రభాతవార్త:



నేటినుండి పాఠశాలలు పున ప్రారంభం కానున్నాయి (జూన్ 12, 2025) నుండి అన్ని పాఠశాలలు యథావిధిగా ప్రారంభమవుతాయి.వేసవి సెలవులు ఉల్లాసంగా గడిపిన విద్యార్థులు తిరిగి తమ బ్యాగులు భుజాన వేసుకుని పాఠశాలకు బయలుదేరే సమయం ఆసన్నమైంది గత సంవత్సరం వేసవి తీవ్రతతో పోల్చుకుంటే ఈ సంవత్సరం ఎండలు కాస్త తక్కువగానే కనబడ్డాయి. అయితే ఉపాధ్యాయుల బదిలీలు ప్రక్రియ రసా బసగా మారడంతో నేటి నుండి వారి కేటాయించిన ఆయాయ పాఠశాలలకు హాజరవుతారా అన్నది అనుమానంగా మారింది, రాష్ట్ర ప్రభుత్వం మాట ఇచ్చిన విధంగా తల్లికి వందనం నేటి నుండే అమలులోకి తీసుకొస్తున్నట్టుగా తీపి కబురు తల్లిదండ్రులకు తెలిపారు సూపర్ సిక్స్‌లో ముఖ్యమైన హామీ అమలు చేస్తూ సీఎం చంద్రబాబు నాయుడు తల్లికి వందనం పథకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అందరికీ ఖితల్లికి వందనంఖి పథకం అందుతుందని స్పష్టం చేశారు నారా లోకేష్. రాష్ట్రవ్యాప్తంగా 67,27,164 మంది విద్యార్థులకు ఈ పథకం కింద, తల్లుల ఖాతాల్లో రూ.8,745 కోట్లు ప్రభుత్వం జమ చేయనుందని తెలిపారు. 1వ తరగతిలో అడ్మిషన్ పొందే పిల్లలు మొదలు ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో చేరే విద్యార్థుల వరకు అందరికీ తల్లికి వందనం పథకం వర్తింపజేస్తామని స్పష్టం చేశారు, అదేవిధంగా అయితే ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది.రేపు బడులు ప్రారంభం సందర్భంగా సన్న బియ్యం అందజేసే కార్యక్రమం జరుగుతుంది. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని తీసుకుంది. దీంతో పాటు హాస్టల్స్ లో ఉంటున్న విద్యార్థులకు కూడా ఇకపై రెండు పూటలా సన్న బియ్యంతో వండిన అన్నాన్ని వడ్డించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయితే నేటినుండి SGT ఉపాధ్యాయుల రిపోర్టింగ్ అందరు SGT ఉపాధ్యాయులు తమ పాత పాఠశాలల్లోనే రిపోర్ట్ చేయాలి. తెలిపారు MTS ఉపా ధ్ర్యాయులు కూడా తమ పాత పాఠశాలల్లో హాజరుకావాలని తెలిపారు కౌన్సిలింగ్‌లో పాల్గొనే ఉపాధ్యాయులు కౌన్సిలింగ్ కోసం హాజరు కావాలి. మిగతా ఉపాధ్యాయులు పాఠశాల నిర్వహణ బాధ్యతలు చూసుకునే విధంగా ప్రణాళికలు తయారు చేశారు రేపు అన్ని పాఠశాలల్లో MDM ప్రిపరేటరీ కార్యక్రమాలు నిర్వహించా లా సన్నద్ధం కావాలని ఉపాధ్యాయుల్ని కోరారు.

## అట్టహాసంగా శ్రీ సల్లాపురమ్మ అమ్మవారి జాతర

కలికిరి, జూన్ 11, ప్రభాతవార్త:



మండలంలోని పత్తేగడ పంచాయతీ కొటాల గ్రామంలో గ్రామ దేవతగా వెలసిన శ్రీ సల్లాపురమ్మ అమ్మవారి జాతర బుధవారం ధర్మకర్తలు వాసనూరి చంద్రశేఖర్, వాసనూరి చల్లయ్య, సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారి జాతర ఆరంభమైంది. ఈ సందర్భంగా అమ్మవారిని గ్రామంలోని పురవీధుల్లో ఊరేగించారు. సిద్ధపూజ కార్యక్రమాలతో అమ్మవారి జాతర ప్రారంభమైంది. ఈ సందర్భంగా గ్రామంలోని భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. బుధవారం రాత్రి చాందినీ బండ్లతో అమ్మవారికి భక్తులు సిల్లు బోనాలతో మొక్కులు చెల్లించారు. జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కలికిరి సీఐ రెడ్డిశేఖర్‌రెడ్డి భారీ పటిష్ట బందోబస్తు నిర్వహించారు. దీంతో జాతర ప్రశాంత వాతావరణంలో జరిగింది. జాతర సందర్భంగా కలికిరి మండలం నుంచే కాకుండా అన్నమయ్య, చిత్తూరు జిల్లాల నుంచి భక్తులు కొటాల గ్రామానికి చేరుకొని అమ్మవారికి పూజలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. జాతరకు వచ్చిన భక్తులకు ఆలయ ధర్మకర్తలు వాసనూరి చంద్రశేఖర్, వాసనూరి చల్లయ్య, వాసనూరి శివశంకర్ భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దీంతో జాతర ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా ధర్మకర్త వాసనూరి చంద్రశేఖర్ మాట్లాడుతూ గురువారం పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి సేవలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాసనూరి చిన్నరెడ్డయ్య, మర్రికుంటపల్లె సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, మర్రికుంటపల్లె టీడీపీ అధ్యక్షులు పూర్ణచంద్ర, తెదేపా నాయకులు ఒంబాల రెడ్డయ్య, కలికిరి మండల తెలుగు యువత అధ్యక్షులు శ్రీనివాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### జల జీవన మిషన్ పనులు

## పరుగులు పెట్టిస్తున్నాం

### ఆర్డబ్ల్యూఎస్ డి.ఈ చంద్రశేఖర్ రెడ్డి.



తంబళ్లపల్లె జూన్ 11 ప్రభాతవార్త ః

మండలం లో తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మంజూరు చేసిన జలజీవన్ మిషన్ పనులు పరుగులు పెట్టిస్తున్నట్లు ఆర్డబ్ల్యూఎస్ డి ఈ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మండలంలోని గోపి దిన్నె పంచాయతీలో ఏఈ వినోద్ కుమార్ తో కలిసి పర్యటించారు.గత వేసవిలో ఏర్పడిన తాగునీటి సమస్యల పరిష్కారానికి తంబళ్లపల్లె టిడిపి ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి సూచనలతో ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి తాగునీటి సమస్య లు క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసిన మండలంలోని 21 పంచాయతీలలో ప్రాధాన్యత క్రమంలో 26 గ్రామాలకు తాగునీటి పరిష్కారానికి జల జీవన్ మిషన్ ద్వారా కోటి 30 లక్షలు మంజూరు కాగా అందులో 20 గ్రామాలలో శరవేగంగా పనులు పూర్తి కావడంతో తాగునీటి సమస్యలు కొలిక్కి వచ్చినట్లు చెప్పారు. ఈ సందర్భంగా గోపి దిన్నె పంచాయతీలో టిడిపి నాయకుడు దేరంగుల చంద్ర పూర్తిచేసిన తాగునీటి పైప్ లైన్ పనులతో బాటు ఇంటింటికి ఏర్పాటుచేసిన నీటి కుళాయిల ఏర్పాటు ను పరిశీలించి సంతృప్తి చెంది అభినందించారు. ఇదే స్ఫూర్తితో నాణ్యత లోపం లేకుండా జలజీవన్ మిషన్ పనులు చేపట్టాలని ఏఈ వినోద్ కుమార్ కు డి ఈ సూచించారు.ఆయన వెంట గోపి దిన్ని మాజీ సర్పంచ్ ఉత్తమ రెడ్డి, మీసాల భాస్కర్ నాయుడు, అధికార పార్టీ నాయకులు, బోర్ మెకానిక్ మాధవరెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

### 11ఏళ్ళ బిజెపి పాలనలో దేశం

## ఎంతో అభివృద్ధి చెందింది

### 20సూత్రాల కమిటీ ఛైర్మెన్ లంకా దినకర్

మదనపల్లె, జూన్ 11 ప్రభాతవార్త:

11ఏళ్ళ బిజెపి పాలనలో దేశంతో పాటు రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని 20సూత్రాల కమిటి ఛైర్మెన్ లంకా దినకర్ తెలిపారు. బుధవారం మదనపల్లెకు విచ్చేసిన ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ 2047 వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ పనిచేస్తున్నారన్నారు. బిజెపి పాలనలో సామాన్య ప్రజలు ఎంతో అభివృద్ధి చెందారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించిన ఘనత కేంద్ర ప్రభుత్వానికే దక్కిందన్నారు. వరుసగా మూడు పర్యాయాలు ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. పారిశ్రామిక రంగం కూడా అభివృద్ధి చెందేందుకు ప్రధాని పెద్దపీట వేశారన్నారు. రైతుల సంక్షేమానికికూడా అన్ని విధాల చర్యలు తీసుకొన్నారన్నారు. ఇటీవల పహేల్గాలో జరిగిన ఉగ్రవాదుల దాడుల నిర్మూళనకు పరిహారంగా సింధూరు పేరుతో ఉగ్రవాదాన్ని అరికట్టడం జరిగిందన్నారు. 20సూత్రాల పథకాలు వేగవంతానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా రైతులు పండిస్తున్న ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం శ్రద్ధ చూపుతోందన్నారు. మేథావుల సదస్సుల్లో కూడా ప్రధాని నరేంద్రమోడీ 11సంవత్సరాలుపూర్తిచేసుకొన్న సందర్భంగా వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలు, సాధించిన విజయాలపై చర్చించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో కూడా కేంద్ర ప్రభుత్వం నిధులతో అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా రోడ్లు, రైల్వేపనులు చేపట్టడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి జాతీయ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి, జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్, విజయభారతి స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ సేతు, పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శులు ఎల్లంపల్లి ప్రశాంత్, ఆకుల క్రిష్ణమూర్తి, సీనియర్ సిటిజన్ నాయకులు మునిగోపాల్‌క్రిష్ణ, పట్టణ కన్వీనర్ భగవాన్, పిల్లస్వామినాయక్, పూల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

### పరమశివునికి

## అన్నాభిషేకం

చిట్వేలి, జూన్ 11, ప్రభాతవార్త:

మండల పరిధిలోని తిమ్మాయపాలెం గ్రామం శివాలయం నందు మొలకల పౌర్ణమి సందర్భంగా బుధవారం అర్చకులు మృత్యుంజయ ప్రత్యేక పూజలు, అర్చనలతో పాటు స్వామివారి మూల విగ్రహంకు అన్నాభిషేకం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ పెద్దలు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు.



అన్నంతో అలంకరింపబడ్డ మూల విగ్రహం.

## ఉప ఖజానా కార్యాలయ అధికారిగా ప్రమీల

ముద్దనూరు, జూన్ 11, ప్రభాతవార్త;



పట్టణ పరిధిలోని నాలుగు రోడ్ల కూడలి సమీపంలో ఉన్న ఉపకద్యాన కార్యాలయ అధికారిగా బుధవారం నాడు ప్రమీల బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. అన్నమయ్య జిల్లా, వాయల్పాడు మండలం నుంచి సాధారణ బదిలీల్లో భాగంగా బదిలీపై వచ్చినట్లు పేర్కొన్నారు. ఉప ఖజానా కార్యాలయంలో ఎస్‌టిఓగా విధులు నిర్వహిస్తున్న డేవిడ్ కడప కార్యాలయానికి బదిలీపై వెళ్లినట్లు పేర్కొన్నారు. మాట్లాడుతూ కాంట్రాక్టర్లుకు, ఉద్యోగస్తులకు, పెన్షనర్లకు, సంబంధించిన జీతాలు, బిల్లులు పెండింగ్ లేకుండా సకాలంలో అందించేలా చూస్తామన్నారు.

# డబల్ ఇంజన్ సర్కార్‌తో రెండింతల అభివృద్ధి

**బద్వేలు ,జూన్ 11, ప్రభాతవార్త**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువ నాయకులు రితేష్ కుమార్ రెడ్డిల ఆధ్వర్యంలో బుధవారం ఆర్ఆర్ కన్వెన్షన్ హాలులో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ బ్రహ్మ సాగర్ బిజి వేముల వీరారెడ్డి ఎడమ కాలువ ద్వారా చెరువులన్నింటికీ లిఫ్టింగ్ ద్వారా నీటిని విడుదల చేయడానికి అధికారులతో మాట్లాడి 100 కేవి ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయించడం జరిగిందని, అలాగే దీర్ఘకాలికంగా నియోజకవర్గంలో సమస్యగా ఉన్న చింతలపల్లి, నరసాపురం, పోరుమామిళ్ల, అట్లూరు మండలం క్రాస్ రోడ్డు లాంటి చాలా రోడ్లను పూర్తి చేయించడం కూటం ప్రభుత్వంలోనే సాధ్యమైంద న్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాకముందు నిర్వహించిన యువగళం పాదయాత్రలో అన్ని తానై యువ నేత నారా లోకేష్ ను కడప జిల్లాలో నడిపించి ఆయన దృష్టికి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలన్నీ తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని రితేష్ రెడ్డి తెలిపారు. బద్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి దివంగత మంత్రివర్యులు వీరారెడ్డి ఏ విధంగా అయితే కృషి చేశారో అవిధంగానే వారి బాటలో తమ ప్రయాణం సాగుతుందన్నారు. నియోజకవర్గం లో అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతోందని దీనిని ఇలాగే కొనసాగిస్తామన్నారు. ఎంతో శ్రమకోర్చి కాశీనాయన ఆశ్రమంలో కూల్చివేసిన కట్టడాల విశిష్టతను నారా లోకేష్ కు వివరించి 24 గంటల్లోనే లోకేష్ సొంత నిధులతో ఆలయ నిర్మాణాలు చేపట్టి మూడు రోజుల్లోనే పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తేవడంతో పాటు సదరు జ్యోతి క్షేత్రానికి బస్సు సర్వీసుల పున ప్రారంభానికి విశేష కృషి చేయడం జరిగిందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , అటవీ శాఖ మంత్రివర్యులను కలిసి అవధూత కాశీనాయన జ్యోతి క్షేత్రం విశిష్టతను వివరించి ఆలయ అభివృద్ధికి అటవీశాఖ క్లియరెన్స్ కు సహకరించాలని అభ్యర్థించిన విషయాన్ని ఈ సందర్భంగా రితేష్ రెడ్డి గుర్తు చేశారు. కాశి నాయన క్షేత్రం వైసిపి పాలకుల నిర్లక్ష్యానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేగాక అక్రమంగా భూములు దోచుకున్న వైసిపి నాయకులు ఆట కట్టించడానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వాటిని పరిష్కరించడంపై దృష్టి పెట్టడం జరిగిందని త్వరలోనే వాటి లెక్కలు తెలుస్తామని ఈ సందర్భంగా భూ కబ్జాదారులను హెచ్చరించారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా బద్వేల్ నెల్లూరు నాలుగు వరుసల రోడ్ల విస్తరణను సాధించడం జరిగిందని ఇది నియోజక వర్గ అభివృద్ధి కే తలమానికమన్నారు. కూటమి ప్రభుత్వం అనేక అభివృద్ధి పనులు ప్రారంభించడం, మరికొన్నింటికి శంకుస్థాపన చేసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ద్వా మా పిడి ఆదిశేష రెడ్డి, ఆర్డీవో చంద్రమోహన్ , డి ఎల్ డి వో , అన్ని మండలాల ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్, బద్వేల్ తాసిల్దారు, మరియు ఇతర అధికారులు ప్రజా ప్రతినిధులు ,నాయకులు పాల్గొన్నారు.

# కూటమి ఏడాది పాలనలో అప్పులు, అపద్ధాలు, ఆడంబరాలు

**వేంపల్లె: జూన్ 11 (ప్రభాత వార్త):**

టీడీపీ కూటమి ఏడాది పాలనలో అప్పులు, అపద్ధాలు, అత్యాచారాలు, ఆడంబరాలు తప్ప ఏముంది గర్వకారణం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం వేంపల్లి లో విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఈ ఏడాది కాలం లో 1,58,604 కోట్ల రూపాయల అప్పు చేసి ఆల్ టైమ్ రికార్డు సాధించిందన్నారు. కూటమి ప్రభుత్వం అపద్ధాలు చెప్పడం లో అగ్ర స్థానం లో ఉందన్నారు. నిరుద్యోగ భృతి, తల్లికి వందనం , అన్నదాత సుఖీ భవ, ఆడ బిడ్డ నిది , యస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ తదితర హామీలు ఏవి కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. పాఠశాల విద్య లో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ జగన్ ప్రభుత్వం జారీ చేసిన జీవో 85 రద్దు చేస్తామని చెప్పి ఇప్పటివరకు రద్దు చేయలేదన్నారు. ఈ ఏడాది కాలంలో మహిళలపై, బాలికలపై188 అత్యాచారాలు, అత్యాచార హత్యలు జరిగాయి. స్వర్ణాంధ్ర 2047 అంటూ రోజూ అతిశయోక్తులు పలకడం విడ్డూరంగా ఉందన్నారు. మింగ మెతుకు లేదు మీసాలకు సంపెంగ నూనె అన్నట్లు ఆడంబరాలకు, అట్టహాసాలకు అడ్డే లేదని విమర్శించారు. ఈ ఏడాది కాలం లో సర్దుబాటు చార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారుల మీద రు 15,480 కోట్ల అదనపు భారం మోపి వీర బాదుడు బాదడం జరిగిందన్నారు.

## రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**కలికిరి, జూన్ 11, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పంపిణీ చేస్తున్న వేరుశనగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాజంపేట పార్లమెంటు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు వాసనూరి చంద్రశేఖర్ పేర్కొన్నారు. బుధవారం మర్రికుంటపల్లె పంచాయతీలో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ ఆధ్వర్యంలో జరుగుతున్న వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం సీఎం నారా చంద్రబాబునాయుడు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. పీలేరు నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆదేశాలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. గతంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు కాలేదని ప్రస్తుతం ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డి పర్యవేక్షణలో ఇప్పటికే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. స్థానిక సర్పంచ్ రెడ్డిరామ్ మాట్లాడుతూ వేరుశనగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు వాసనూరి చిన్నరెడ్డయ్య, కార్యదర్శి నవాజుల్లా, హార్టికల్చర్ అసిస్టెంట్ రోషన్ ఆరా, పలువురు పాల్గొన్నారు. మండలంలోని 14 గ్రామ పంచాయతీలలో కలికిరి మండలం వ్యవసాయాధికారిణి జీఆర్ మమతారెడ్డి పర్యవేక్షణలో వేరుశనగ విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది.

## వెంకటసుబ్బయ్య సేవలు వెలకట్టలేనివి




**బద్వేలు, జూన్ 11 ప్రభాతవార్త**

బద్వేల్ సబ్ ట్రెజరీ ఆఫీసర్ వెంకటసుబ్బయ్య ఉపాధ్యాయ సంఘం నాయకులు రవిశంకర్, వెంకట్‌లు పేర్కొన్నారు. బుధవారం కడప డిటిఓ ఆఫీసుకు బదిలీపై వెళ్తున్న వెంకటసుబ్బయ్యను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు వెంకటసుబ్బయ్య సేవలను కొనియాడారు. అలాగే బద్వేల్ ట్రెజరీ ఆఫీస్ నందు వెంకటసుబ్బయ్య 7 సంవత్సరాలు ఎంతో నిజాయితీగా తన విధులు నిర్వహించారని, అందరి మన్ననలు పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణ ,ప్రభుదాసు, బ్రహ్మయ్య, రాజశేఖర్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## భగవంతుని సేవ పూర్వజన్మ సుకృతం..

**కడప కార్పొరేషన్ జూన్ 11 ప్రభాతవార్త:**



శ్రీ మాతంగి పీఠం పీఠాధిపతులు పూజ్యశ్రీ మాతంగానందగిరి స్వామీజీ ని బీజేవైఎం జిల్లా కార్యదర్శి చాగలమర్రి ఓబులేష్ స్వామివారిని కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ భగవంతునికి సేవ చేసే భాగ్యం కలిగింది అంటే అది పూర్వజన్మ సుకృతమని మాతంగి పీఠం పీఠాధిపతులు పూజ్యశ్రీ మాతంగా నందగిరి స్వామీజీ అన్నారు. అనంతరం బీజేవైఎం నేత ఓబ్లేష్ మాట్లాడుతూ పూజ్యశ్రీ మాతంగానందగిరి స్వామీజీనీ కడపలో దర్శించుకోవడం తన భాగ్యమని తెలిపారు. స్వామీజీని కలిసిన వారిలో స్వయంసేవక్ నివేద్ రాజ్ ఉన్నారు.

## టీబీ ముక్త్ భారత్ అభియాన్ విజయవంతం చేద్దాం




**కలికిరి, జూన్ 11, ప్రభాతవార్త:**

టీబీ ముక్త్ భారత్ అభియాన్ ప్రత్యేక క్యాంపెయిన్‌ను విజయవంతం చేద్దామని మర్రికుంటపల్లె పంచాయతీని టీబీ వ్యాధి రహిత పంచాయతీగా నిర్మిద్దామని కలికిరి మండలం మర్రికుంటపల్లి సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య వాఖాధికారి వారి ఆదేశాల మేరకు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహ్మద్ రఫీ, టీబీబీ పర్యవేక్షకులు నాగిరెడ్డి, భయ్యారెడ్డి గ్రామంలో నిర్వహిస్తున్న 104 సేవలలో భాగంగా హాజరైన ప్రజలకు సర్పంచ్ రెడ్డిరామ్ ఆధ్వర్యంలో టీబీ వ్యాధిపై అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దీర్ఘకాలిక జబ్బులు ఉన్న వారిని గుర్తించి వారికి గుళ్ల పరీక్షలు నిర్వహించి వారికి పాజిటీవ్ వచ్చిన యెడల ఆరు నెలల చికిత్స ఉచితంగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. దీనివల్ల గ్రామంలోనే టీబీ గుళ్ల పరీక్షలు నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవాజ్ సీహెచ్‌ఓ శాహీదాబాను, ఆశాకార్యకర్తలు మంజుల, సుమలత, ఖాదర్ బి, మరియు ప్రజలు పాల్గొన్నారు.

## బ్యాంకు సేవలపై రైతులకు అవగాహన సదస్సు




**బద్వేలు, జూన్ 11, ప్రభాతవార్త**

పట్టణంలోని మైదుకూరు రోడ్డులో గల స్టేట్ బ్యాంక్ లో బుధవారం రైతులతో బ్యాంకు సిబ్బంది సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆదర్శ రైతులు, ఎస్ హెచ్ జి మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన రాజంపేట రీజినల్ మేనేజర్ జాఫర్ మొహిద్దిన్ మాట్లాడుతూ స్టేట్ బ్యాంకు వారు రైతులు డ్వాక్రా మహిళలకు ఎన్నో మంచి సేవలు అందిస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకొని వారు ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. వ్యవసాయ రుణాలు, ట్రాక్టర్ లోన్లు, మరియు డ్వాక్రా రుణాలకు సంబంధించి ఈ సమావేశంలో చర్చించడం జరిగింది. అనంతరం ఆదర్శ రైతులకు సన్మానం నిర్వహించారు. ఈ సమావేశంలో మెప్మా సిబ్బంది, మరియు బద్వేలు ప్రధాన శాఖ బ్రాంచ్ మేనేజర్ అన్నం రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## దిగువపేటలో పారిశుధ్య పనులు

**రామసముద్రం జూన్ 11 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని దిగువ పేటలో డిప్యూటీ గపూర్ బుధవారం పారిశుధ్య కార్మికులు ద్వారా వీధులు, మురికి కాలువల్లో చెత్త,వ్యర్థ పదార్థలను తొలగించి క్లోరినేషన్ చేపట్టారు. రోడ్లుపై నిలిచిన నీటిని తొలగించి దోమలు, ఈగలు వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ ను చెల్లించారు. డిప్యూటీ ఎంపిడిఓ మాట్లాడుతూ వర్షాకాలంలో అంటువ్యాదులు, సీజనల్ వ్యాదులు రాకుండా ప్రత్యేక పారిశుధ్య పనులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ గపూర్ కార్మికులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను పరిశ్రమలలో చేర్చుకుంటే కఠిన చర్యలు తప్పవు




**ముద్దనూరు, జూన్ 11, ప్రభాతవార్త:**

విద్యాబుద్ధులు నేర్చుకొని,ఆటపాటలతో, పాఠశాలలో గడపాల్సిన జీవితాన్ని బాల కార్మికులుగా వారి జీవితాన్ని నాశనం చేయకూడదని బుధవారం బడి ఈడు పిల్లలను చిన్న తరహా పరిశ్రమలలో, దుఖానాలలో బాల కార్మికులుగా చేర్చుకుంటే అటువంటి పరిశ్రమలపై కఠిన చర్యలు ఉంటాయని అసిస్టెంట్ లేబర్ అధికారిని పావని ,శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని దుకాణాలలో ఆకస్మిక తనికి చేపట్టారు. పట్టణంలోని ఓ దుకాణంలో బాల కార్మికుని గుర్తించి ఆ యజమాని పెక్కేసిన మోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ జి.మహేష్, సచివాలయం మహిళా పోలీసులు ఆకాంక్ష, శివజ్యోతి,ఎన్జీఓ ప్రతినిధి రవి పాల్గొన్నారు.

## పీలేరు తహశీల్దారుగా శివకుమార్

**పీలేరు జూన్ 11 ప్రభాతవార్త:**



పీలేరు మండల తహశీల్దారుగా శివకుమార్ బాధ్యతలు స్వీకరించారు. రైల్వే కోడూరు డిప్యూటీ తహశీల్దారుగా పనిచేస్తున్న ఆయన బదిలీపై పీలేరుకు వచ్చారు. పీలేరు మండల తహశీల్దారుగా పనిచేస్తున్న భీమేశ్వరరావు రాయచోటి కలెక్టర్ కార్యాలయానికి బదిలీ కావడంతో ఆ స్థానంలో శివకుమార్ ఎఫ్ఏసి తహశీల్దారుగా బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరు మండల ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానన్నారు. అదేవిధంగా క్రింది స్థాయి సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ఉన్నతాధికారుల ఆదేశాలతో మండల పరిధిలోని ప్రజా సమస్యలతో పాటు ప్రభుత్వ భూముల సంరక్షణకు కృషి చేస్తానన్నారు. 2017లోనూ ఈ కార్యాలయంలో బాధ్యతలు నిర్వహించానని, మండల పరిధిలోని సమస్యలపై అవగాహన ఉందని, వాటితోపాటు రెవెన్యూ కార్యాలయంలో పనిచేస్తున్న వీఆర్వోలు, విఆర్ఏలు, సిబ్బందిని కలుపుకుని ఎప్పటికప్పుడు అధికారుల సూచనలు తీసుకుంటూ విధులు సక్రమంగా నిర్వహిస్తానని తెలియజేశారు. అనంతరం ఇక్కడ ఇంతకాలం తహశీల్దారుగా పనిచేసి బదిలీపై వెళుతున్న భీమేశ్వరరావుకు కొత్త తహశీల్దారుతో పాటు కార్యాలయ సిబ్బంది వీడ్కోలు పలికారు.

## 11 ఏళ్ల ప్రస్థానంలో సమ్మేళిత స్వర్ణతోముఖాభివృద్ధి




**కడప కార్పొరేషన్ జూన్ 11 ప్రభాతవార్త:**

11 ఏళ్ల మోదీ పాలనలో దేశం అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించిందని, డిజిటల్ సంకల్పనలు వంటి అంశాల్లో ప్రపంచ వేదిక పైన బలీయమైన ముద్ర వేసిందని బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ వంగళ శశిభూషణరెడ్డి, సింగారెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర కార్యదర్శిలు బాల కృష్ణ యాదవ్, లక్ష్మీనారాయణ రెడ్డి, బీరం సుబ్బారెడ్డి, కడప జిల్లా బిజెపి అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బా రెడ్డిలు అన్నారు. వికసిత్ భారత్ సంకల్ప సభ బుధవారం కడప లక్ష్మి లాస్య కళ్యాణ మండపంలో జరిగింది. సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ సబ్కా సాథ్.. సబ్ కా వికాస్.. సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ (అందరితో కలిపి, అందరి అభివృద్ధికి.. అందరి విశ్వాసంతో.. అందరి కృషితో) అనేది కేంద్రంలో మోదీ పాలనను నిర్దేశించే మూల సూత్రమని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం మూడో విడత పాలనలో తొలి ఏడాది పూర్తి చేసుకోవడం, మొత్తంగా ప్రధానిగా పగ్గాలు చేపట్టి సోమవారానికి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా విజయాలను చేసుకుంటున్నామని పేర్కొన్నారు. 81 కోట్ల మందికి ఉచిత ఆహార ధాన్యాలు, 15 కోట్ల మందికి కొళాయి కనెక్షన్లు, పేదల కోసం నాలుగు కోట్ల ఇళ్లను నిర్మించడం, దేశవ్యాప్తంగా 12 కోట్ల మరుగుదొడ్ల నిర్మాణం వంటివి ప్రస్తావించారు. మంత్రిమండలిలో 60 శాతం మంది ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాల వారికే ఉన్నట్లు తెలిపారు. వీరికి ఆ స్థాయిలో పదవులు కేటాయించడం ఇది తొలిసారి అని కూడా చెప్పారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు చలపతి, బొమ్మన విజయ్, సురేంద్ర, ప్రవీణ్ నాయుడు, చాగలమర్రి ఓబులేసు, కళ్యాణ్, శివ నాయక్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన వృద్ధుడు మృతి

**మదనపల్లె క్రైమ్, జూన్ 11 ప్రభాతవార్త.**



రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధుడు చికిత్స పొందుతూ మూడు నెలల అనంతరం బుధవారం మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని వన్నూరుసాబు గుట్టకు చెందిన సలావుద్దీన్(63) వారపుసంతలో కూరగాయల వ్యాపారం చేసుకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇతను ఫిబ్రవరి 22వ తేదీన సంతకు వెళ్లి అక్కడ నుంచి ఇంటికి వెళ్లే క్రమంలో రోడ్డు దాటుతుండగా అటుగా వచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సలావుద్దీన్ ను స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉండడంతో కుటుంబ సభ్యులు బెంగళూరుకు తరలించారు. అప్పటినుంచి బెంగళూరు సెయింట్ జాన్స్ ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్న అయన బుధవారం మృతి చెందాడు. మృతదేహాన్ని మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురికి తరలించారు. ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయిన ఇల్లు

### మంటల్లో చిక్కుకొన్న వృద్ధురాలి పరిస్థితి విషమం

**మదనపల్లి క్రైమ్ జూన్ 11 ప్రభాతవార్త.**



ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఏర్పడి ఓ వృద్ధురాలు తీవ్రంగా గాయపడిన సంఘటన బుధవారం మదనపల్లి పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఎలా ఉన్నాయి. సత్యసాయి జిల్లా, ఎన్ పికుంట మండలం, పి.కొత్తపల్లికి చెందిన లేట్ వెంకటేష్ భార్య మంగమ్మ (65) మదనపల్లి పట్టణం అమ్మ చెరువు మిట్టలో నివాసం ఉంది. ఐదేళ్ల క్రితం భర్త వెంకటేష్ చనిపోగా, మంగమ్మ, ఆమె కుమార్తె వెంకటలక్ష్మిలు ఒకే ఇంట్లో నివసిస్తున్నారు. బుధవారం ఉదయం వెంకటలక్ష్మి తన కుమారుడితో కలిసి సమీపంలోని దేవాలయముకు వెళ్ళింది. ఆ సమయంలో మంగమ్మ అనారోగ్యంతో ఇంట్లో పడుకొని ఉండగా, ఇంట్లో మంటలు చెలరేగాయి. షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ప్రమాదంలో మంగమ్మ వివరంగా గాయపడింది. తీవ్రంగా గాయపడింది. చాట్ సర్క్యూట్ జరిగిన విషయాన్ని జాతరలో ఉన్న కుమార్తెకు తెలియడంతో ఇంటికి చేరుకొని గాయపడిన మంగమ్మ ను మదనపల్లి ఆసుపత్రికి తీసుకువచ్చింది. ఆమె పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. 2వ పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు

## అక్రమ భవన నిర్మాణాలపై ఫిర్యాదు




ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

**మదనపల్లె, జూన్ 11 ప్రభాతవార్త:**

పట్టణంలోని ఇండస్ట్రీయల్ ఏస్టేట్‌లో నియమ నిబంధనలకు విరుద్ధంగా, ఏపిఐఐసి రూల్స్‌కు విరుద్ధంగా జరుగుతున్న అక్రమ భవన నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని 20సూత్రాల చైర్మెన్ లంక దినకర్‌కు బివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు పునిత్ ఫిర్యాదు చేశారు. బుధవారం మదనపల్లెకు విచ్చేసిన ఆయనకు బహుజన యువసేన ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పునిత్ మాట్లాడుతూ ఇండస్ట్రీయల్ ఏస్టేట్ నందు పరిశ్రమల కోసం స్థలాలు తీసుకొని ఇతర వ్యాపారాల కోసం భవనాలు నిర్మిస్తూ వ్యాపారాలు నిర్వహిస్తున్నారని, కొంతమంది భవన యజమానులు ఏపిఐఐసి నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ భహుళ అంతస్థులు నిర్మిస్తున్నారన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా,ప్లానింగ్‌లు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. ఇదివరకే ఏపిఐఐసి అధికారులకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకపోయిందన్నారు. సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్‌కు ఇండస్ట్రీయల్ ఏస్టేట్‌లో జరుగుతున్న అక్రమ భవన నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని చైర్మెన్ ఆదేశించారన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు హరిక్రిష్ణ, శ్రీనివాసులు, వినయ్, సాయి, బ్రహ్మ, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యున్నత రెడ్ క్రాస్ పురస్కారానికి ఎంపికైన డాక్టర్ వేణుగోపాల్

**చిట్వేలి, జూన్ 11,ప్రభాతవార్త:**



110 పర్యాయాలు వ్యక్తిగతంగా రక్తదానం చేసినందుకు చిట్వేలికి చెందిన డాక్టర్ దొండ్లవాగు వేణుగోపాల్ కు" ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ" అత్యున్నత పురస్కారం ప్రకటించినట్లు బాధ్యుడు బుధవారం వెల్లడించారు. రాష్ట్ర గవర్నర్ అధ్యక్షులుగా ఉన్న ఈ సంస్థ ఈ నెల 14 వ తేదీన ప్రపంచ రక్తదాతల దినోత్సవ సందర్భంగా గుంటూరులో జరిగే కార్యక్రమంలో పురస్కారం ప్రదానం చేయనున్నట్లు సంస్థ సి.ఇ.ఓ , ప్రధాన కార్యదర్శి ఎం.కే.ఫరీదా ద్వారా కడప జిల్లా రెడ్ క్రాస్ సంస్థ కు సమాచారం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ అత్యున్నత పురస్కారం అందుకోవడం తనకు లభించిన గొప్ప గౌరవంగా భావిస్తున్నానన్నారు. యువత రక్తదానం విలువను గుర్తించి తాము సైతం రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.

# టిప్పర్లు అడ్డగింత

**దువ్వూరు, జూన్ 11, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని చిన్న సింగనపల్లె గ్రామ రెవెన్యూ పొలాల నుండి అనుమతి పొంది మట్టి రవాణా చేస్తున్న టిప్పర్లను క్రీస్తురాజుపురం వద్ద కొద్ది మంది అడ్డుకున్నారు. సుమారు 2గంటల సేపు టిప్పర్లను అడ్డగించడంతో జాతీయ రహదారిపై ఇరువైపులా టిప్పర్లు నిలిచిపోయాయి. టిప్పర్లను ఎవరు అడ్డగించారో, ఎందుకు అడ్డగించారో తెలియలేదు. టిప్పర్లు నిలబడిన విశయాన్ని దువ్వూరు పోలీసులు తెలుసుకొని అక్కడికి వెళ్లి వాటిని పంపించేశారు.

## ఊరుటూరీ కాలనీవాసుల కళ నెరవేర్చిన ఎమ్మెల్యే

**వీరాపునాయునిపల్లి జూన్,11: ప్రభాత వార్త:**



మండలంలోని ఉరుటూరు గ్రామంలోనీ కాలనీ వాసుల కల నేరవేర్చిన పుత్త నరసింహారెడ్డి , ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి లకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో సంవత్సరాల నుండి ఊరటూరు ఎస్సీ కాలనీ వాసులకు స్మశాన వాటిక లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. గత రెండు రోజుల క్రితం కాలనీ వాసులు నరసింహా రెడ్డిని కలిసి స్మశాన వాటికి కు స్థలం లేదు అని విన్నవించుకోగా తక్షణమే స్పందించిన పెద్దాయన తహసీల్దార్ లక్ష్మి దేవినీ పంపించి 2.75సెంట్లలో, మిగులు భూమిలో సర్వే చేపించి స్మశానానికి స్థలం కేటాయించడం జరిగింది. భూమిని సెర్వే చేపించి స్మశాన వాటికి ఏర్పర్చినందుకు కాలనీ వాసులు పెద్దాయన పుత్తా నరసింహ రెడ్డి, ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి లకు మరియు తహసీల్దార్ లక్ష్మి దేవి , రెవిన్యూ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో సంవత్సరాల కల అని ఇది నెరవేరి నందుకు కాలనీవాసులు హర్షం వ్యక్తం చేసారు .

## విద్యార్థులకు ప్రతిభా అవార్డు ప్రధానం

**వేంపల్లి: జూన్ 11 (ప్రభాత వార్త):**

పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం షైనింగ్ స్టార్స్ ప్రతిభ అవార్డ్స్ ను ప్రకటించింది. ఇందులో భాగంగా ఈరోజు కడప పట్టణంలోని మాధవి కన్వెన్షన్ నందు జరిగిన అవార్డుల ప్రధానోత్సవం లో పట్టభద్రుల శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి స్వామి వివేకానంద స్కూల్ ఉన్నత పాఠశాల విద్యార్థులుసుకీర్తన, వినయ్ లకు 20 వేల రూపాయల చెక్కును, ప్రశంసా పత్రము, మెడల్ ను ప్రధానం చేశారు.

### వాహనాలను చెక్ చేసిన జిల్లా వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్,

**మైదుకూరు, జూన్ 11, ప్రభాతవార్త:**



కడప జిల్లా మైదుకూరు మున్సిపాలిటీ పరిధి పోరుమామిళ్ల రహదారి లో వాహనాలను జిల్లా వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ వాహనాలను ఆపి బండి కాగితాలు, ఇన్సూరెన్స్, ఫిట్నెస్, అధికలోడుతో వెళుతున్న వాహనాలను, ఫైన్ కట్టని వాహనాలు, పరిశీలించి కొన్నిటికి చలానా వేయడం జరిగింది. క్లియరెన్స్ లేని వాహనాలకు సీజ్ చేయడం కూడా జరిగినట్లు సమాచారం. అంతేకాకుండా వాహనాదారులు దూర ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు అతివేగంతో ప్రయాణం చేయకూడదని రోడ్డు ప్రమాదాలు చాలావరకు మానవ తప్పిదం వల్లే జరుగుతున్నాయు డ్రైవర్లు నిర్లక్ష్యంగా ఓవర్ టేక్ చేయకూడదన్నారు. రోడ్డు మలుపులలో అతివేగంతో వెళ్లకుండా జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చునన్నారు. డ్రైవర్లు ప్రశాంతమైన మనసుతో విధులకు హాజరు కావాలన్నారు. ప్రమాదం జరగకుండా ఉండేందుకు సంబంధిత అధికారులు చెప్పే సలహాలు సూచనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విష్ణుమూర్తిగా ఊరేగిన వెంకటేశ్వరుడు.

**చిట్వేలి, జూన్ 11, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కే ఎస్ అగ్రహారం శ్రీ భూనీళా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయం నందు వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఐదవ రోజు బుధవారం విష్ణుమూర్తి అలంకారంలో స్వామివారు భక్తులను కటాక్షించారు. గ్రామ మాడవీధులతో పాటు, చిట్వేలి ప్రధాన వీధిలో స్వామివారు గరుడుసేవ ఉత్సవం వైభవంగా జరిగింది. నేడు అనగా గురువారం మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో భారీ అన్నదానం, సాయంత్రం ఘనంగా కళ్యాణోత్సవం నిర్వహించినట్లు భక్తులు పెద్ద ఎత్తున తరలిరావాలని ధర్మకర్త వంశీయులు చేట్లూరు శేఖర్ తెలియపరిచారు.

## మాజీ సర్పంచ్‌కు శ్రద్ధాంజలి..



**సుండుపల్లి, జూన్ 11, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని చిన్నగొల్లపల్లి గ్రామపంచాయతీ లోని అప్పయ్యగారిపల్లెలో టీడీపీ రాష్ట్ర సాధికార సమితి పాలఏకరి కన్వీనర్ జి. శివప్రసాద్ నాయుడు (గుట్టబాబు) గారి తండ్రి మరియు మాజీ సర్పంచ్ వెంకటరమణప్ప నాయుడు గారు మృతి చెందిన విషయం తెలుసుకున్న రాజంపేట అసెంబ్లీ పార్లమెంట్ నియోజకవర్గం జనసేనపార్టీ సీనియర్ నాయకులు రామ శ్రీనివాస్ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## నూతన తాసిల్దారుగా బాధ్యతలు:

**ఒంటిమిట్ట జూన్ 11( ప్రభాతవార్త)**



ఒంటిమిట్ట మండల తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం ఉదయం దామోదర్ రెడ్డి తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టారు. బ్రహ్మంగారిమఠం కార్యాలయంలో తాసిల్దారుగా పనిచేస్తూ ఒంటిమిట్ట తాసిల్దారుగా దామోదర్ రెడ్డి బదిలీపై రావడం జరిగింది. గతంలో ఒంటిమిట్ట కార్యాలయంలో తాసిల్దారుగా బాధ్యతలు నిర్వహిస్తున్న వెంకటరమణమ్మ కాజీపేటకు బదిలీపై వెళ్లడం జరిగింది. ఈ నేపథ్యంలో ఒంటిమిట్ట కార్యాలయంలో తాసిల్దారుగా దామోదర్ రెడ్డి బాధ్యతలు చేపట్టడంతో స్థానిక నాయకులు కార్యాలయానికి వెళ్లి శాలువా కప్పి ఘనంగా సత్కరించడం జరిగింది.

## దొంగతనం కేసులో బంగారు ఆభరణాలు రికవరీ చేసిన టుటౌన్ పోలీసులు

**ప్రొద్దుటూరు క్రైం, జూన్ 11, ప్రభాతవార్త:**

మార్చి నెలలో హౌసింగ్ బోర్డు కాలనీలో మార్చి నెల 15వ తేదీన గోపిరెడ్డి శివశంకర్‌రెడ్డి ఒటిలో గుర్తు తెలియని దొంగలు తన ఇంటిలోనికి ప్రవేశించి సుమారు 249 గ్రాముల బంగారు ఆభరణాలు దొంగలించడం జరిగింది. సదరు కేసులో ప్రొద్దుటూరు టుటౌన్ పోలీసులు ఇద్దరు ముద్దాయిలైన జంగా వెంకటరావు, సుధాకర్‌లను ఇతర జిల్లా పోలీసు వారి అరెస్టు చేయగా సదసు కేసులో ఈ దొంగతనానికి సంబంధించిన సమాచారం తెలుపబడి వారిని పీటీ వారెంట్ తోటి ప్రొద్దుటూరు కోర్టులో హాజరు పరిచి తిరిగి వారిని పోలీసు కష్టడీలోనికి తీసుకొన వారి ద్వారా ఈ దొంగతనానికి సంబంధించిన ఆభరణాలు వారి వద్ద నుంచి రికవరీ చేయడం జరిగింది. వీటిలో కొంత బంగారు ఆభరణాలను వారి స్వలాభం కోసం అమ్మి వారి యొక్క సంత ఖర్చులకు వాడుకొని మగిలిన బంగారు ఆభరణాలు బద్వేలు టౌన్ దాటిన తరువాత అటవీ ప్రాంతంలో దాచబడినందున, సదరు ముద్దాయిలు యొక్క ఒప్పుకోలు పంచనామా మేరకు వారు దాచబడిన బంగారు ఆభరణాలు పంచాయతీ దారుల సమక్షంలో సుమారు 180 గ్రాముల బంగారు ఆభరణాలను రికవరీ చేయడం జరిగింది. ఈ కేసులో చన్నచౌకు పీఎస్ పరిధిలో జరిగిన దొంగతనానికి సంబంధించిన ఆభరణాలు కూడా 2 రికవరీ చేయడం జరిగింది. ఆభరణాలు బ్యాంకుల్లో గానీ లాకర్లలో భద్రపరచుకోవాలని పోలీసులు తెలిపారు. ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్ ఆదేశాలకు అనుగుణంగా మరియు ప్రొద్దుటూరు డీఎస్పీ భావన ఉత్తర్వులు మేరకు ఈ కేసులో రికవరీలో విశేషంగా ప్రత్యేక చొరవ తీసుకొని రికవరీ చేయడంలో ప్రొద్దుటూరు పోలీసు వారిపై అధికారులు అభినందించడం జరిగింది.

# సుపరిపాలన స్వర్ణాంధ్రప్రదేశ్ 2025వ ప్రభుత్వ వార్షికోత్సవ పనుల ప్రారంభోత్సవం

**మైదుకూరు, జూన్ 11, ప్రభాతవార్త:**

ప్రభుత్వ వార్షికోత్సవ 2025వ సందర్భంగా సుపరిపాలన స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 లో భాగంగా పొద్దుటూరు రోడ్డు ఎస్‌సిసి ఆర్ కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు జరిగిన పనుల ప్రారంభోత్సవం పనుల శంకుస్థాపనలు కార్యక్రమంలో పాల్గొన్న బద్వేల్ రెవిన్యూ డివిజన్ అధికారి చంద్ర మోహన్, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ మైథిలి, ఆర్‌అండ్‌బి సూపరింటెండెంట్ ఇంజనీర్ చంద్ర శేఖర్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో శ్రీధర్ నాయుడు, నియోజకవర్గ అన్ని విభాగాల ఉన్నతాధికారులు, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ గురివి రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎ.పి.రవీంద్ర, తదితరులు మాట్లాడుతూ సుపరి పాలన, ప్రజా సంక్షేమ పథకాలు, జిల్లాలోనే మైదుకూరు అభివృద్ధి పదంలో ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, గతంలో ఎప్పుడూ చేయని కార్యక్రమాలు చేస్తూ తెలుగు గంగ, కేసి కెనాల్, శెట్టివారి పల్లె, యల్లం పల్లి, చెరువులకు రెండు కార్లకు నీరు, పింఛన్లు, పెంచడం, గ్రామీణ ప్రాంతంలో రైతులు, వ్యవసాయం, ప్రధాన వనరులు, పశువు పోషణ, బ్రహ్మంగారి మఠం మండలంలో నవోదయ పాఠశాల, మైదుకూరు మున్సిపాలిటీ పట్టణంలో నూతన విగ్రహాలు, జాతీయ జెండా ఆవిష్కరణ, లైటింగ్ ఏర్పాటు,బిజెపి, టీడీపీ, జనసేన, కూటమి ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, శ్మశానాల అభివృద్ధి, సుపరిపాలన, మైదుకూరు నియోజకవర్గంలో ఐదు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం, చెరువులకు నీళ్ళ,



నియోజవర్గంలో 5 మండలాల ప్రజలకు చెరువులు నీటితో కలకలాడుతూ నీటి కొరత లేకుండా చేయడం,శ్మశానాల అభివృద్ధి, ప్రజలకు సౌకర్యాలు,కాపు భవనం ఏర్పాటుకు కృషి, రహదారుల నిర్మాణం, గ్రామీణ ప్రాంతా రహదారులు నూతన రహదారులు ఏర్పాటు, నిరతరం అభివృద్ధి పథంలో నడిపించాలని తపన, ప్రత్యేక శ్రద్ధ, కూటమి ప్రభుత్వంలో పుట్టా సుధాకర్ ఆధ్వర్యంలో ఇలాగే కొనసాగాలని పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమంలో అన్ని మండలాల టీడీపీ అధ్యక్షులు దాసరి బాబు, సుధాకర్ రెడ్డి, రమణా రెడ్డి, లక్ష్మి రెడ్డి, సుబ్బా రెడ్డి, భీమయ్య, బీజేపీ ఇంచార్జి మాచనూరు సుబ్బరాయుడు, జనసేన కృష్ణ మూర్తి కూటమి నాయకులూ,15వ వార్డ్ కౌన్సిలర్ రాధా కృష్ణ,కార్యకర్తలు మరియు ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## అవధూత నారాయణ స్వామి 76 వ వార్షికోత్సవం

**రామాపురం జూన్ 11 ప్రభాతవార్త**



మండలం సుద్దమళ్ళ గ్రామం ఓబుల్‌రెడ్డిగారి పల్లిలో ఆలయ కమిటీ కోరిక మేరకు అవధూత నారాయణ స్వామి వారి 76 వ వార్షికోత్సవ కార్యక్రమంకు ముఖ్య అతిగా బుధవారం ఉదయం మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారికీ ఆలయ అధికారులు పూర్ణకుంబంతో స్వాగతం పలికారు. స్వామి వారికీ ప్రత్యేక పూజలు గావించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.

## ఇరుగులమ్మ దేవత జాతరలో లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి



**రామాపురం, జూన్ 11: ప్రభాతవార్త**

రాయచోటి టీడీపీ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి బుధవారం రామాపురం మండలం, హసనాపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఇరుగులమ్మ దేవత జాతరలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీప్రసాద్ రెడ్డికి ఇరుగులమ్మ తల్లి జాతర నిర్వాహకులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం లక్ష్మీప్రసాద్ రెడ్డి ఇరుగులమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చీకటి రామప్పనాయుడు కుటుంబ సభ్యులని పరామర్శించిన లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

**రామాపురం, జూన్ 11: ప్రభాతవార్త**

రామాపురం మండలం గువ్వలచెరువు కాలనీలో నివాసం ఉంటున్న చీకటి రామప్పనాయుడు ఇటీవల మృతి చెందారు. బుధవారం రాయచోటి టీడీపీ నాయకుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులని పరామర్శించి వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వారి పిల్లల్లో ఒకరు ప్రైవేట్ స్కూల్ చదువుతున్నారు అని తెలిసి ఆ విద్యార్థికి అయ్యే ఖర్చు తానే బరిస్థానానని హామీ ఇచ్చారు. కుటుంబ అవసరం నిమిత్తం ఇరవైవేల రూపాయలు ఆర్థిక సాయంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మలేరియా వ్యతిరేక మాసోత్సవం



**తొండూరు జూన్ 11 (ప్రభాతవార్త):**

మండలం మల్లేల గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన మలేరియా మాసోత్సవ అవగాహన కార్యక్రమంకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మల్లయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2030 సం.. నాటికి భారతదేశం నుండీ మలేరియాని నిర్మూలించాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం. మురికినీటిని, చెత్త, చెదారం సరైన ప్రణాళిక ద్వారా నిర్మూలించడం. నీటి నిల్వలు లేకుండా డ్రైడే ఫ్రైడే పాటించడం,దోమ తెరలు వాడటం అలౌట్ లాంటివి వాడుకోవడం, రాత్రిపూట వేపాకు పొగబెట్టం లాంటివి చేయాలన్నారు. ప్రాణాంతక మలేరియా వ్యాధి నుండి రక్షించుకోవడం మన కర్తవ్యం. మలేరియా లేని గ్రామం మన లక్ష్యం అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సి. హెచ్.ఓ సోమేశ్వరీ,హెల్త్ అసిస్టెంట్ సతీష్ కుమార్, వరలక్ష్మి, ఆశాలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమలుకాని విద్య ఫీజుల నియంత్రణ చట్టం



**కడప కార్పొరేషన్ జూన్ 11 ప్రభాతవార్త:**

ఫీజుల మోత కారణంగా విద్యార్థుల తల్లిదండ్రుల బాధలను చూడలేకున్నామని, రాష్ట్రంలో విద్యా చట్టాన్ని ఎందుకు అమలు చేయడం లేదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుడం రెడ్డిబాబు కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బుధవారం కడప బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లు విద్యా చట్టంపైన చొరవ తీసుకొని అమలు చేస్తారని ఆశిస్తున్నామన్నారు. టెక్నోల పేరుతో కార్పొరేట్ ప్రైవేట్ స్కూళ్లు విద్యా వ్యాపారం చేస్తున్నా విద్యాశాఖ పట్టించుకోలేదన్నారు. ప్రవేట్ స్కూలు, కళాశాలలు పాఠశాలలు ప్రారంభం కాకముందే అడ్మిషన్లు చేస్తున్నారని, పరిమితి దాటి సీట్లంటూ బోర్డులు పెట్టి సీట్లు లేవని తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. కార్పొరేట్ పాఠశాలలలో సరైన మౌలిక సదుపాయాలు లేకువని, ఇరుకు భవనాల్లో నడుపుతున్నారని, క్రీడా మైదానాలు లేవన్నారు. విద్యార్థులకు మరుగు దొడ్లు లేక విద్యార్థినిలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అదనంగా రూ.2000 నుంచి రూ.10000 వరకు అడ్మిషన్ ఫీజుతో పాటు, ట్యూషన్ ఫీజు, స్పెషల్ ఫీజు, స్కూల్ డెవలప్మెంట్ ఫీజు, బిల్డింగ్ ఫీజు, కంప్యూటర్ ఫీజు, ఇన్ఫ్రా స్ట్రక్చర్ ఫీజు, లైబ్రరీ ఫీజు, లేబరేటరీ ఫీజు, ఫర్నిచర్ ఫీజు, స్మార్ట్ క్లాసుల ఫీజులు అంటూ ఊపిరాడకుండా విద్యార్థి తల్లిదండ్రులను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నారని ఆరోపించారు. ఫీజులో 60 ముందుగానే చెల్లించాలి. ఆలస్యమైతే ఫీజు హాల్ టికెట్ ఇవ్వడం లేదని, పరీక్షలు రాయించడం లేదని తెలిపారు. తక్షణమే విద్యా చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల ప్రజా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పుల్లంపేట తాసిల్దార్‌గా పుల్లారెడ్డి

**పుల్లంపేట జూన్ 11( ప్రభాతవార్త)**



మండల తాసిల్దార్ గాపుల్లారెడ్డి బుధవారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈయన నందలూరు మండల తాసిల్దార్‌గా పని చేస్తూ ఇటీవల జరిగిన బదిలీలలో పుల్లంపేటకి రావడం జరిగింది. గతంలో ఈయన అన్నమయ్య జిల్లాలో ఓబులవారిపల్లి,రాయచోటి మండలాల తాసిల్దార్‌గా కూడా పని చేశారు. మూడు నెలల క్రితం రాయచోటి నుంచి నందలూరుకు బదిలీ అయినా పుల్లారెడ్డి మూకుమ్మడి బదిలీలలో పుల్లంపేటకు రావడం జరిగింది.

## సబ్సిడీ విత్తన కాయలను సద్వినియోగం చేసుకోవాలి

**రామాపురం, జూన్ 11: ప్రభాతవార్త**

ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సబ్సిడీ విత్తన కాయలను సద్వినియోగం చేసుకోవాలని లక్కిరెడ్డిపల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు జయరాణి పేర్కొన్నారు. మండలంలోని నల్లగుట్టపల్లి రైతు సేవ కేంద్రంలో సబ్సిడీవేరుశనగ విత్తన కాయలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2025 ఖరీఫ్ సీజన్‌కు నారాయణి రకం 764 క్వింటాళ్లు మండలానికి మంజూరు అయినట్లు పేర్కొన్నారు. 30 కేజీల బస్తా ధర రూ.2850 కాగా ప్రభుత్వం సబ్సిడీ రూ 1140 ఇవ్వగా రైతు వాటర్ కింద రూ.1710 చెల్లించి వేరుశెన విత్తనాలు పొందుతున్నారు. గ్రామ రైతు సేవ కేంద్రంలో పొందవచ్చు అన్నారు. అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విత్తన పంపిణీ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రమేష్‌రెడ్డి మండల వ్యవసాయ అధికారి వై నాగమణి వ్యవసాయ విస్తరణ అధికారులు ఏ కవిత ఎల్ ప్రభంజని స్థానిక టిడిపి నాయకులు ప్రతాప్‌రెడ్డి, అంజనారెడ్డి, శివారెడ్డి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## రాజంపేట బస్సుల సర్వీస్‌కు వినతిపత్రం

**సుండుపల్లి, జూన్ 11, ప్రభాతవార్త:**



పీలేరు నుండి కేవీపల్లి, సానిపాయ్ మీదుగా రాజంపేటకు ఇప్పుడున్న బస్‌ల సర్వీసులతో పాటు ఆదనపు మరికొన్ని బస్ సర్వీసులను వేయాలని జనసేన పార్టీ సీనియర్ నాయకులు రామ శ్రీనివాస్ బుధవారం రాయచోటి ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రాముకి వినతిపత్రం సమర్పించారు. వీటితోపాటు పీలేరు నుండి సుండుపల్లె మీదుగా వీరబల్లెకు కొన్ని బస్‌ల సర్వీసులు నడపాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ రహదారిలో ఎక్కువ గ్రామాల ప్రజలు అనునిత్యం ప్రయాణిస్తూ ఉంటారు. ఇప్పుడు తిరుగుతున్న బస్సులు కూడా పూర్తి రద్దీగా ఉంటున్నాయన్నారు.

## పలు గ్రామాల్లో సిసి రోడ్ల ప్రారంభం



**చిన్నమండెం, జూన్ 11 ప్రభాతవార్త :**

మండలంలోని పలు గ్రామాల్లో సిసి రోడ్లను బుధవారం మంత్రి సతీమణి హరితమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా తొగటపల్లి రోడ్డు, పడమటి కోన నుండి హరిజనవాడ పసలవాండ్లపల్లి వరకు 30 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డు, చిన్నమండెం లో షేక్ షకీల్ ఇంటి వద్ద 16 లక్షల, బలిజపల్లిలో 15 లక్షల రూపాయలతో నిర్మించిన ప్రారంభించారు. మండలంలో పలుసమస్యలపై విచారించి వాటిని పరిష్కరించాలంటూ మండల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్మాణాల గుత్తేదార్లు వట్టం గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఫిట్నెస్ లేని బస్సులపై చర్యలు తీసుకోవాలి

**ఎడ్యుకేషన్ జూన్ 11 ప్రభాతవార్త :**

కడప జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలలకు సంబంధించి కాలం చెల్లిన బస్సులు మరియు ఫిట్నెస్ లేని వాహనాలపై తక్షణమే చర్యలు ప్రోగ్రెస్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొడవటికంటి నాగరాజు డిమాండ్ చేశారు బుధవారం నాడు రవాణా శాఖ పరిపాలన అధికారి ఇవై ప్రకాష్‌కు వినతిపత్రం సమర్పించారు. రోడ్డు రవాణా వాహన చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొల్యూషన్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్, పన్ను చెల్లింపు రసీదు తో పాటు, డ్రైవర్ లైసెన్సు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ మరియు బస్సులు అద్దాలకు గ్రిల్స్ వంటివి ఏర్పాటు చేయకుండా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నటువంటి కళాశాలలో పాఠశాలల బస్సులను తనిఖీలు నిర్వహించి అటువంటి బస్సులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు స్కూల్ బస్సులలో సాధారణంగా 25 నుంచి 40 వరకు సిటింగ్ కెపాసిటీ ఉంటుంది కానీ కొన్ని యాజమాన్యాలు 40 నుంచి 65 మంది దాకా విద్యార్థులను ఎక్కించి ప్రయాణం చేస్తున్నటువంటి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా విద్యార్థి యువజన ప్రజాసంకల్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతాము అని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుభాన్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



## ఆరుగురు విద్యార్థులు ఎంపిక

**రామసముద్రం జూన్ 11 ప్రభాతవార్త**

ఊలపాడు పంచాయతీ దిన్నిపల్లె సమీపంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్‌కు మండలంలోని గొల్లపల్లి ప్రాథమిక పాఠశాల నుంచి ఆరు మంది విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అయూబ్ ఖాన్ తెలిపారు. ప్రధాన ఉపాధ్యాయులు అయూబ్ ఖాన్ మాట్లాడుతూ ఏప్రిల్ జరిగిన ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఈ పాఠశాలల నుంచి విద్యార్థులు కీర్తన, అస్మియ, యశ్విని, మమత, కిషోర్, పావని ఎంపికైనట్లు పేర్కొన్నారు. మోడల్ స్కూల్‌కు విద్యార్థుల ఎంపికపై ఆ పాఠశాల ఉపాధ్యాయులు, పిల్లల తల్లి దండ్రులు, కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## కంటి ఆపరేషన్లకు తరలింపు



**(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)**

అడాప్ట్ ఎ గ్లోబల్ ఫౌండేషన్. అమెరికా ఫౌండర్ చైర్మన్ భూపతిరాజు పండేటి సహకారంతో రాజంపేట ఎం. జి. పురం, హెచ్.చెర్లోపల్లి, ఒంటిమిట్ట రాచపాలెం గ్రామాలలో జరిగిన ఐ క్యాంపు నందు సెలెక్ట్ అయిన 15 మందిని కంటి ఆపరేషన్ కోసం శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్, రాజంపేట నుండి వ్యాన్‌లో కంటి ఆపరేషన్ కోసం తిరుపతి లోని వాసన్ ఐ కేర్ హాస్పిటల్ కి శరత్ కుమార్ రాజు బుధవారం తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నమయ్య, కడప జిల్లాల ఇంచార్జ్ మరియు శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ కొండూరు శరత్ కుమార్ రాజు మరియు లైసన్ ఆఫీసర్స్ అంజన్ రాజు, కోనేటిరవిరాజు, శివరామరాజు మరియు వాసన్ ఐకేర్ హాస్పిటల్ PRO వెంకటేష్ మరియు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్సిడీ వేరుశనగ కాయలు సద్వినియోగం చేసుకోండి



**గాలివీడు, జూన్ 11(ప్రభాతవార్త):**

ఖరీఫ్ సీజన్‌లో సాగు చేయడానికి ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తున్న వేరుశనగకాయలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పార్థసారథిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పూలికుంట సచివాలయంలో వ్యవసాయ సహాయకురాలు బేబీ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీ వేరుశనగ కాయలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయకురాలు మాట్లాడుతూ 40 శాతం సబ్సిడీతో వేరుశనగ కాయలు రైతులకు అందజేయడం జరుగుతుందన్నారు. నారాయణి రకం 30 కేజీల బస్తా రూ.1710, కె6 రకం రూ.1674లకు వేరుశనగకాయలను ఇస్తున్నామన్నారు. పట్టాదారు పాసుపుస్తకాలు కలిగిన రైతుకు ఒక్కొక్కరికిరెండు బస్తాలు ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహమ్మద్‌రఫీ, టీడీపీ నాయకులు నాగేశ్వరరావు, కొండారెడ్డి, ప్రభాకర్‌నాయుడు, వెల్ఫేర్ అసిస్టెంట్ గణేష్, యువగళం సాయిప్రసాద్‌రెడ్డి, బూత్ ఇన్ చార్జి శివవంకర్,బిందు సేద్యపు సిబ్బంది రమేష్, రైతులు పాల్గొన్నారు.

## ఆటో ఢీకొని ద్విచక్ర వాహన దారుడికి గాయాలు

**మదనపల్లెక్రైమ్, జూన్ 11 ప్రభాతవార్త.**

ఆటో ఢీకొన్న ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు తీవ్రంగా గాయపడిన సంఘటన బుధవారం పట్టణంలో చోటుచేసుకుంది. బాధితుని కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి . కురబలకోట మండలం, దిగువ బోయపల్లెకు చెందిన రెడ్డప్ప (43), అతని చెల్లెలు సుమలత కుమార్తె సింధూ(13)లు ద్విచక్ర వాహనంలో మదనపల్లె కు బయలుదేరారు. మార్గమధ్యంలోని చౌడేశ్వరి కళ్యాణ మండపం వద్ద వెనుక నుంచి వచ్చిన ఆటో ద్విచక్ర వాహనాన్ని అధిగమించే క్రమంలో ఢీకొంది. ఈ ప్రమాదంలో సింధు స్వల్పంగా గాయపడగా, రెడ్డప్ప తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన వీరిద్దరిని మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. చికిత్సలు చేసిన వైద్యులు రెడ్డప్ప పరిస్థితి విషమంగా ఉందని తిరుపతికి రిఫర్ చేశారు. రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జేసీఆర్ ఆధ్వర్యంలో విజయోత్సవం

**తంబళ్లపల్లె జూన్ 11 ప్రభాతవార్త ః**

నియోజకవర్గ కేంద్రంలో గురువారం ఏడాది కూటమి ప్రభుత్వ పాలన విజయోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తంబళ్లపల్లె టిడిపి ఇంచార్జ్ జయచంద్రారెడ్డి, సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు లు హాజరవుతారని టిడిపి మండల కన్వీనర్ రెడ్డప్పరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఘాట్లో కేక్ కటింగ్ తో పాటు తంబళ్లపల్లె నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం పై జేసీఆర్ సందేశం ఉంటుందని మండలంలోని టిడిపి నూతన పార్టీ కమిటీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, టిడిపి కుటుంబ సభ్యులు, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు తప్పక హాజరుకావాలని కోరారు.

## సంస్కృతి సాంప్రదాయాలకు జాతరలు ప్రతిరూపం

### ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి.

**తంబళ్లపల్లె జూన్ 11 ప్రభాతవార్త ః**

మన పెద్దల పురాతన సంస్కృతి సాంప్రదాయాలకు అమ్మవారి జాతరలు ప్రతిరూపాలని, పూర్వం గ్రామదేవతలు గ్రామ ప్రజలను కాపాడుతారని పెద్దలు నమ్మకం ఆ నమ్మకాన్ని ఈతరం కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి కొనియాడారు. బుధవారం ఆయన మండల పార్టీ కన్వీనర్ చౌడేశ్వర, నాయకులతో కలసి తంబళ్లపల్లె ఎర్రగుంట్లమ్మ జాతర సందర్భంగా పాత బస్టాండ్ వద్ద మహిళల దీలు బాణాలు, పూల బండి మెరవణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అందరికీ అభివాదం చేస్తూ పూల ఎద్దులబండి ఎక్కి హల్ చల్ చేసి సందడి చేశారు. జాతర సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు, కర్పూర హారతులు సమర్పించారు. పూల సాంప్రదాయ ఎద్దుల బండి, పిల్లనగ్రోవి నృత్యాలు, చెక్కభజనలు, కోలాటాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఎమ్మెల్యే వెంట కో ఆప్షన్ మెంబర్ జమాల్ బాషా, కిషోర్ కుమార్ రెడ్డి, బాలకృష్ణ, మండలంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సిపిఐ నియోజక వర్గ జనరల్ బాడి సమావేశం



**మైదుకూరు, జూన్ 11, ప్రభాతవార్త:**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో మైదుకూరు హైస్కూల్ నందు నియోజకవర్గ జనరల్ బాడి సమావేశాన్ని నిర్వహించడమైనది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సి.పి.ఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర,కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ నాగసుబ్బారెడ్డి, మాట్లాడుతూ, బడుగు,బలహీన వర్గాలకు,అండ గానిలచిన 100 సంవత్సరాల చరిత్ర గల పార్టీ ఏదైనా ఉందా అంటే అది కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పార్టీనే అని తెలియచేశారు. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నారు కానీ ప్రజల అవసరాలను తీర్చడం లేదు కడపజిల్లాకు ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తే ప్రత్యక్షంగా పరోక్షంగా, ఒక లక్ష ఇరవై వేల మంది నిరుద్యోగులకు జీవన భృతి కలుగుతుంది. అలాంటిది పాలక ప్రభుత్వాలు మన జిల్లాపై సవితి ప్రేమ చూపిస్తుంది, నిరుద్యోగులతో యువత తన మునలకై తల్లడిల్లి పోతుంటే వ్యర్థమైన పతకాలపేరుతో పేదలకు ఆశచూపించి సర్వనాశనం చేస్తున్న ప్రభుత్వాలకు బుద్ధి చెప్పే కాలం అతి తొందరలో ఉందని, గతప్రభుత్వంలో పేదలకు ఇంటి స్థలం కేటాయిస్తున్నాం అని చెప్పి వంకలు, స్మశానాల, దగ్గర ఒక సెంటు భూమిని చూపించి,వందల ఎకరాలను భూకబ్జా చేసిన ఘనత గత నాయకులకు ఉంది,ఇప్పటికైనా ప్రభుత్వాలు కళ్ళు తెరిచి పేదలకు ఇచ్చిన హామీ ఏదైతే ఉందో అర్హులైన వారికి సాగుభూమిఒక హెక్టారు,పల్లెల్లో ఇంటికొరకు మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు కేటాయించి ఇవ్వాలని తెలియచేయడమైయినది. ఈ కార్యక్రమానికి రైతుసంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ భాస్కర్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, ఏరియా సహాయక కార్యదర్శి ఎ.వి.శివరామ్,బి.మఠం మండల కార్యదర్శి హృదయ్ నాథ్,వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు, శ్రీనివాసులు, వ్యవసాయ కార్మికసంఘంజిల్లా కార్యవర్గ సభ్యులు,షావల్లి, భవన నిర్మాణ సంఘం నాయకులు పిరయ్య, సుబ్బారాయుడు, జయరాజు, ఏఐఎస్ఎఫ్ ఏరియా కార్యదర్శి బాలాజీ, మహిళ సమైక్య నాయకురాలు రమనమ్మ, విజయమ్మ, రిజ్వాన మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ



**ప్రొద్దుటూరు, జూన్ 11 ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు టిడిపి బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం పౌర్ణమి సందర్భంగా మైదుకూరు రోడ్డులోని టూ టౌన్ బైపాస్ లోని శ్రీశ్రీశ్రీ చిన్నమ్మ తల్లి పెద్దమ్మతల్లి ఆలయ సమీపంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా 400 మందికి మంచి రుచికరమైన, నాణ్యమైన భోజనాన్ని ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలందరికీ ఆకలి తీర్చడమే ధ్యేయంగా పెట్టుకున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రతి శనివారం పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద మైదుకూరు రోడ్డులోని అన్వర్ థియేటర్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టణ వాసులే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొని భోజనాన్ని ఆరగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుందని అందులో ఎలాంటి సందేహం లేదన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, రిటైర్డ్ ఎఐ రామసుబ్బన్న యాదవ్, నాయి బ్రాహ్మణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బలపనూరు శ్రీనివాసులు, టైలర్ ప్రసాద్, మూరబోయిన శ్రీనివాసులు యాదవ్, చింతల రాఘవేంద్ర యాదవ్, బంగి శివప్రసాద్, కర్ణ యాదవ్, రామయ్య గౌడ్, నల్లం రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్‌కలెక్టర్ కార్యాలయ ఏఓగా నిర్మలాదేవి

**మదనపల్లె, జూన్ 11 ప్రభాతవార్త :**



మదనపల్లె సబ్‌కలెక్టర్ కార్యాలయ డివిజనల్ పరిపాలన అధికారిగా బధవారం కె.నిర్మలాదేవి బాధ్యతలు స్వీకరించారు. రామసముద్రం మండలం తహశీల్దార్‌గా పనిచేస్తున్న నిర్మలాదేవిని సాధారణ బదిలీల్లో భాగంగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఉత్తర్వులు మేరకు మదనపల్లె సబ్‌కలెక్టర్ కార్యాలయం ఏఓగా బాధ్యతలు స్వీకరించారు. ఏఓ బాధ్యతల అనంతరం సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్‌ను ఏఓ కలసి పూలమాలను అందజేసి అభినందించారు.

## అభివృద్ధికి ఆమడదూరంలో అన్నమయ్యజిల్లా

### ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి : సిపిఐ

**మదనపల్లె, జూన్ 11 ప్రభాతవార్త :**

జిల్లా సమగ్రాభివృద్ధి కోసం సిపిఐ ఆధ్వర్యంలో లక్ష సంతకాల సేకరణ కార్యక్రమం కరపత్రాలను సిపిఐ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్రిష్ణప్ప, సాంబశివ, నియోజకవర్గ కార్యదర్శి మురళిలు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ఏర్పాటై నాలుగు సంత్సరాలు పూర్తవుతున్నా జిల్లా అభివృద్ధికి నోచుకొన్న పాపాన పోలేదన్నారు. ప్రాజెక్టుల విషయంలో కానీ, పరిశ్రమలు, వ్యవసాయం ఉపాధి పనులు విద్యా, వైద్యం అన్నిట్లో కూడా అవకాశాలు ఉన్నాయన్నారు. జరికోన ప్రాజెక్టుల కుడి ఎడమ కాలువ పనులు వెంటనే పూర్తి చేయాలని కడప నుంచి మదనపల్లె మీదుగా బెంగుళూరు రైల్వేలైను పనులు ప్రారంభించాలన్నారు. నిమ్మనపల్లెకు డబుల్‌రోడును ప్రారంభించాలని జిల్లాలో నెలకొన్న సమస్యలపై సిపిఐ ఆధ్వర్యంలో ఈనెల 23న సబ్‌కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల, దేవా, మస్తాన్, ముబారక్, చలపతినాయుడు, ఇంద్రాణి, జానకమ్మ, రాధ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

## కురబలకోట తహశీల్దార్‌గా దనంజనేయులు

**కురబలకోట, జూన్ 11 ప్రభాతవార్త :**



తహశీల్దార్‌కు స్వాగతం పలుకుతున్న దృశ్యం

మండల తహశీల్దార్‌గా దనంజనేయులు బుధవారం పదవీబాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న తహశీల్దార్ తపస్వని పదోన్నతిపై నిమ్మనపల్లె తహశీల్దార్‌గా బదిలీపై వెళ్ళారు. ఈ సందర్భంగా ఆర్ఐ బాలసుబ్రమణ్యం, వీఆర్ఓలు ఖాదర్‌బాషా, మోహన్, శ్రీనివాసులు, ఏఓ, సర్వేయర్ భువనేశ్వర్‌లు సాధరస్వాగతం పలికారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం కార్యాలయ సిబ్బంది, వీఆర్ఓలతో సమావేశం నిర్వహించారు.

## 2025 ఐకాన్ అవార్డుకు డాక్టర్ ఎం ప్రభాకర్ ఎంపిక

**ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 11, ప్రభాత వార్త :**

పట్టణానికి చెందిన ప్రముఖ రచయిత, కవి డాక్టర్ యం. ప్రభాకర్ సాహిత్య సేవ, రచనా రంగంలో చేసిన సేవను గుర్తించి ఆయనను అరుదైన తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ 2025 ఐకాన్ అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది. ఈ విషయాన్ని డాక్టర్ చింతపట్ల వెంకటాచారి ఆ సంస్థ చైర్మన్ తెలిపినట్లు ప్రభాకర్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 14వ తేదీ హైదరాబాద్ లోని తెలంగాణా సారస్వత పరిషత్ ఆడిటోరియం లో ఈ ఐకాన్ అవార్డును తనకు అందజేస్తారన్నారు.



# లోకరక్షకం జగదభిరాముని కళ్యాణం





ఒంటిమిట్ట జూన్ 11( ప్రభాతవార్త)

రెండవ అయోధ్యగా పేరొందిన ఆంధ్ర భద్రాచలం ఏకశిలానగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయంలో బుధవారం పౌర్ణమి సందర్భంగా టిటిడి పరిరక్షణలో ఆలయ అర్చకులు ఆగమ శాస్త్ర ప్రకారం శ్రీ సీతారామ కళ్యాణం నిర్వహించడం జరిగింది. ముందుగా ఆలయ పర్యవేక్షకులు మామిడి తోరణాలతో, పచ్చటి అరటి పిలకలతో కళ్యాణ వేదికను సుందరంగా అలంకరించారు. పాంచరాత్ర ఆగమం ప్రకారం వైష్ణవ సంప్రదాయ పద్ధతిలో అర్చకులు శ్రీ సీతారామ ఉత్సవమూర్తులను నూతన వస్త్రాలతో పలు రకాల ఆభరణాలతో అత్యంత శోభాయమానంగా నూతన వధూవరులుగా అలంకరించి కళ్యాణ వేదికపై ఆ సీన్లను గావించి శాస్త్రోక్తంగా కళ్యాణ తంతు నిర్వహించారు. ముందుగా ఆలయ స్వస్తి పుణ్యావాచనము, విశ్వక్సేనుని ఆరాధన, కంకణ ధారణ, స్వామివారికి నూతన యజ్ఞోపవీతధారణ, మధుపర్కము, స్వామి అమ్మవార్ల యొక్క వంశవృక్ష ప్రకరణము, జీలకర్ర బెల్లము లగ్న ఘట్టం, మహా మాంగళ్య పూజ కలిస పూజ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. కళ్యాణ ఘడియలు సమీపిస్తూ ఉండటంతో పౌర్ణమి కళ్యాణాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో ఆలయానికి వచ్చిన భక్తజన సమూహం సమక్షంలో కోదండరామ స్వామి పరమ పవిత్రమైన కరముల స్పర్శతో సీతాదేవి మెడలో అర్చకులు మాంగల్య ధారణ గావించారు. స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు పలు ప్రాంతాల నుండి భక్తులు ఆలయానికి హాజరై శ్రీ సీతారామ పౌర్ణమి కళ్యాణోత్సవంలో పాల్గొని తనివి తీరా తిలకించి ఆనంద భరితులయ్యారు. ఈ సందర్భంగా ఆలయమంతా రామనామ సంకీర్తనలతో మార్మోగింది. వేదమంత్రాల మంగళ వాయిద్యాల నడుమ సీతారామ పౌర్ణమి కళ్యాణోత్సవం అద్భుతంగా కొనసాగింది. స్వామివారి పౌర్ణమి కళ్యాణాన్ని తిలకించేందుకు ఆలయానికి వచ్చిన భక్తులకు టీటీడీ సిబ్బంది అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ప్రొద్దుటూరు అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

ప్రొద్దుటూరు జూన్ 11 ప్రభాతవార్త

నియోజకవర్గ అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని గడచిన ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి పూర్తి చేశామని రాబోయే నాలుగేళ్లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు అంచనాలతో భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పూర్తి చేయడం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. బుధవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ భవనంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు సమక్షంలో సుపరిపాలన స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ శాఖల అధికారులు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన గత ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అలాగే ప్రతిపాదిత పనులు, రాబోవు 4 ఏళ్లలో చేపట్టవలసిన పనులకు సంబంధించిన అంచనాలతో రూపొందించిన భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు. అక్కడే ఏర్పాటుచేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల శిలాఫలకాలను ఎమ్మెల్యే వరద ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఎంతో నమ్మకంతో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వం పై నమ్మకంతో కూటమి ప్రభుత్వానికి 164 ఎమ్మెల్యే స్థానాలను కట్టబెట్టారని గుర్తు చేశారు. అందుకు తగ్గట్టుగా సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికై నిరంతరం శ్రమిస్తున్నారన్నారు అందులో భాగంగా కుటుంబం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకోవడంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజెప్పాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా నెల్లికుట్ల 55 లక్షలు నిధులు



మంజూరు కాగా మొత్తము 61 54 పనులు పూర్తి చేసినట్లు తెలిపారు అలాగే 37 పనులకు గాను 9 కోట్ల 95 లక్షల అంచనాలతో భవిష్యత్ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు రోడ్లు భవనాల శాఖలో ప్రధానంగా పెన్నా నదిపై రామేశ్వరం ప్రాంతంలో నిర్మిస్తున్న హైలెవెల్ వంతెన నిర్మాణం త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. నాలుగు వరుసల రోడ్డుగా విస్తరణ పనులు చేపట్టేందుకు అంచనాలు తయారు చేశామన్నారు. గత ప్రభుత్వం మొదలుపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం పూర్తి చేసినందుకు చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు తాసిల్దారు గంగయ్య ఇతర ప్రభుత్వ అధికారులు మరియు టిడిపి నాయకులు ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య ఆసం రఘురామిరెడ్డి వి ఎస్ ముక్తియార్ ఇది సుధాకర్ రెడ్డి మీగడ చంద్రశేఖర్ రెడ్డి తలారి పుల్లయ్య తలారి రమేష్ కాచన శ్రీనివాస్ రెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కెయస్ఆర్ఎం కళాశాల 8వ స్నాతకోత్సవం






కడప, జూన్ 11 ప్రభాతవార్త

కెఎస్ఆర్ఎమ్ ఇంజనీరింగ్ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో బీ.టెక్ 2021 2025 బ్యాచ్ నందు వివిధ బ్రాంచీలలో విద్యను పూర్తి చేసిన విద్యార్థినీ విద్యార్థులకు 8వ స్నాతకోత్సవాన్ని కళాశాల కేఓఆర్. ఆడిటోరియం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ఎంవైయస్ ప్రసాద్, ఇండియన్ సైంటిస్ట్ అండ్ ఫార్మర్ డైరెక్టర్ ఎస్ డి ఎస్ సిశార్, శ్రీహరికోట, గవర్నమెంట్ ఆఫ్ ఇండియ, ప్రొఫెసర్ దుర్గా ప్రసాద్, డైరెక్టర్ ఆఫ్ అకాడమిక్ ఆడిట్, JNTUA, Anatapuramu, వారి ద్వారా పట్టభద్రులైన విద్యార్థులకు పట్టాలను అందించడంతో పాటు, బ్రాంచుల వారీగా టాపర్స్ గా నిలిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందించరు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ మీ జీవితంలో తదుపరి అధ్యాయాన్ని ప్రారంభించడానికి, పట్టభద్రత అనేది అపరిమిత అవకాశాలకు మరియు అనితర సాధ్యతలకు ప్రారంభం అని అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డా. కందుల చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ జీవిత ప్రయాణానికి మరియు రేపటి ప్రపంచానికి ఆవిష్కరణలకు రాయబారులుగా, నాయకులుగా ఎదగాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ముఖ్యంగా కొత్త జాతీయ విద్యా విధానం వినిశి 2020ను అమలు చేస్తూ కళాశాల ముందడుగు వేసింది. ఈ విధానం ప్రకారం విద్యార్థులు తమ ఆసక్తులకు అనుగుణంగా అదనపు మైనర్ లేదా ఆనర్స్ స్పెషలైజేషన్లను ఎంచుకునే అవకాశం పొందుతున్నారు. ఇందులో భాగంగా 19 మంది విద్యార్థులు వివిధ విభాగాల్లో మైనర్/ఆనర్స్ డిగ్రీలు అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల అధినేతలు వారిని ప్రత్యేకంగా అభినందించారు. NEP 2020 నిబంధనల ప్రకారం మల్టీడిసిప్లినరీ లెర్నింగ్, క్రెడిట్ ట్రాన్స్ ఫర్ విధానం, మరియు ఫ్లెక్సిబుల్ అకడమిక్ స్ట్రక్చర్‌ను అమలుచేయడం ద్వారా విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు అవకాశాలను అందించగలుగుతున్నాం," అని చెప్పారు. ఈ కొత్త విధానం కింద విద్యార్థులు కంప్యూటర్ సైన్స్, డేటా సైన్స్, బిజినెస్ ఎనలిటిక్స్, వంటి రంగాల్లో మైనర్స్/హానర్స్ చేయగలుగుతున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, సెక్రటరీ ట్రెజరర్ శ్రీమతి కందుల రాజేశ్వరమ్మ, వైస్ చైర్మన్ కందుల మదన్ మోహన్, ప్రిన్సిపాల్ డా. వి. స్. స్.మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ . టీ. న్. ప్రసాద్, ప్రోగ్రామ్ కన్వీనర్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎం.వి.రవి కిషోర్ రెడ్డి, వివిధ విభాగాధిపతులు, డీన్‌లు, సిబ్బంది, కళాశాల బోధన మరియు భదనేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లి తండ్రులు పాల్గొన్నారు

# అభివృద్ధి పేరుతో కోట్ల రూపాయల వృధా

పులివెందుల,జూన్ 11, ప్రభాతవార్త:

గత వైసీపీ ప్రభుత్వం పులివెందుల నియోజకవర్గం అభివృద్ధి పేరుతో 6000 కోట్లు ఖర్చు చేసిన నేటికీ పులివెందుల నియోజకవర్గ ప్రజలు నిత్య అవసరాలను తీర్చలేకపోయిందని , కక్ష పూరితంగా కేసులు పెట్టడం కూటమి ప్రభుత్వ అభిమతం కాదని నియోజక వర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణంలోని వీజే ఫంక్షన్ హాల్ నందు రెవెన్యూ డివిజనల్ అధికారి చిన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సుపరిపాలన స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పులివెందుల టీడీపి నియోజకవర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) మాట్లాడుతూ గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఏర్పాటు చేసిన పాడ ఆధ్వర్యంలో 6000 కోట్లు పైగా ఖర్చు పెట్టి అభివృద్ధి చేసినట్టు అధికారిక లెక్కలు చూపుతున్నారని కాని పులివెందుల నియోజకవర్గం వ్యాప్తంగా ప్రజలకు అవసరమైన అభివృద్ధి చేయకుండా పులివెందుల ప్రాంతంలోని రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో రాజశేఖర్ రెడ్డి విగ్రహాలు ఏర్పాటు చేసి పదే పదే వాటిని మారుస్తూ దాదాపు 200 కోట్లు ప్రజాధనాన్ని ఖర్చు చేయడం తప్ప ప్రజలకు అవసరమైన ఒక్క పని కూడా చేసిన దాఖ లాలు లేవన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పులివెందుల నియోజవర్గం పరిధిలోని 16.8 కిలోమీటర్లు రోడ్లు గుంతలను పూడ్చడం జరిగినదని మెప్మా ఆధ్వర్యంలో 8.70 లక్షల రూపాయలతో 630 యూనిట్ల సభ్యులకు డబ్బులు విడుదల చేయడం జరిగినదని జల జీవన్ మెషిన్ కింద నియోజకవర్గం అంతా నీరు అందించడానికి వేల కోట్లు ఖర్చు చేసే పైప్ లైన్లను పూర్తి చేయడం జరిగింద న్నారు. పులివెందుల మున్సిపాలిటీకి ప్రతిరోజు నీళ్ల వచ్చేలా పార్నపల్లి డ్యాం నుండి పైప్ లైన్ మరమత్తులు చేయడం జరిగినదన్నారు. నియోజకవర్గంలో కూటమి నాయకులు ఎవరూ కూడా వైసీపీ నాయకులపై కక్షపూరితంగా ఎలాంటి చర్యలు చేయడం లేదని మహానాడు సందర్భంగా మా పార్టీ తోరణాలు రింగ్ రోడ్‌లో రాజశేఖర్‌రెడ్డి విగ్రహం కనిపించేలా పార్నపల్లి రింగ్ రోడ్ ముదిగుబ్బ రింగ్ రోడ్ కదిరి రింగ్ రోడ్డు కడప రింగ్ రోడ్డు ప్రాంతాలలో కింద తోరణాలు కట్టుకుంటే వాటిని ఉద్దేశపూర్వకంగా శాంతి భద్రతలు భంగం కలిగించే విధంగా వైయస్సార్సీపి నాయకులు వాటిని తొలగించారని దాని ఆధారంగా పోలీసులు చర్యలు తీసుకుని కేసులు పెడితే దానిని కూటమి నాయకులకు కక్షపూరితంగా వైసీపీ నాయకులపై కేసులు పెడుతున్నారని మీడియా సమావేశాలు పెట్టి మరి మాట్లాడుతున్నారని ఇకనైనా వాటిని మానుకోవాలన్నారు. పులివెందులలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ నాయకులపై ఎవరిపైన కక్షపూరితంగా ఎలాంటి కేసు నమోదు చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలలో ఒక్కటైనా పింఛన్ మూడు వేల నుంచి నాలుగు వేల రూపాయలు పెంచి అందజేయడం జరిగిందని రెండవ హామీ గ్యాస్ సబ్సిడీ ఇవ్వడం జరిగిందని,యువతకు మాట ఇచ్చిన విధంగా మెగా డీఎస్సీ విడుదల చేసి పరీక్షలు కూడా నిర్వహిస్తోంది అన్నారు. ప్రతి సంవత్సరం మెగా డీఎస్సీ నిర్వహించడం కూడా కూటమి ప్రభుత్వం ప్రకటించడం కూడా జరిగింది అన్నారు. జూన్ 12 న తల్లికి వందనం కింద చదువుకునే ప్రతి పిల్లవాడికి 15 వేల రూపాయలు విద్యార్థుల యొక్క అమ్మ అకౌంట్ లలో పడతాయి ఆగస్టు 15 నుంచి స్త్రీలకు ఉచిత బస్ విధానాన్ని అమలు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి అన్నారు. ఒక పక్క అభివృద్ధి మరో పక్క సంక్షేమ పథకాలు అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం ప్రజల చేత ప్రజా ప్రభుత్వంగా మన్నలను పొందుతోంది అన్నారు. అనంతరం బీజేపీ రాష్ట్ర నాయకులు శశి భూషణ్ రెడ్డి, నాయకులు భాను ప్రకాష్,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పార్థ సారథి రెడ్డి, హాజీ కమిటీ సభ్యులు మహబూబ్ భాష , ఆర్డిఓ, కమీషనర్ తదితరులు సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఏ.రఘునాథరెడ్డి, తొండూరు మోహన్ రెడ్డి, మహిళా కౌన్సిలర్ సాహిదా , తెదేప నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



చిన్నమండెం, జూన్ 11 ప్రభాతవార్త :

మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి బుధవారం మడిపల్లి నాగిరెడ్డి ఆర్‌అండ్ ఆర్ కాలనీలో నూతన ట్రాన్స్పారం ప్రారంభించి, గతంలో వేసిన బోరుకు మోటార్ బిగించి కొళాయిల ద్వారా ఇంటింటికీ మంచినీటి సరఫరా చేశారు. అలాగే దిన్నేమీద పల్లిలో ప్రజలకు నీటి సమస్య లేకుండా నూతన బోరు వేశారు. మోటార్ బిగించి నీటిని సరఫరా చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గ ప్రజలు గతంలో నీటి సమస్యతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నియోజకవర్గంలోని పలు గ్రామాలలో నూతన బోర్లు వేసి పైప్ లైన్ కనెక్షన్ల ద్వారా నీటి సమస్య పరిష్కరించడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో మండిపల్లి నాగిరెడ్డి రిజర్వాయర్ ద్వారా నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పూజా కార్యక్రమాలు చేసి, కొబ్బరికాయ కొట్టి గ్రామానికి నీరు విడుదల చేశారు. దీంతో ఆర్‌అండ్‌ఆర్ కాలనీ ప్రజలు మంత్రివర్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాభివృద్దే ప్రధాన ధ్యేయం

## ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



సిసిరోడ్లు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

మదనపల్లె, జూన్ 11 ప్రభాతవార్త:

పట్టణాభివృద్దే ప్రధాన ధ్యేయంగా పనిచేయనున్నట్లు ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే మున్సిపల్ కార్యాలయంలో వార్డు అడ్మిన్ సెక్రటరీలతో పట్టణ అభివృద్ది పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 35వార్డుల్లోనూ ప్రజా అవసరాల మేరకు ప్రతి వార్డులోని రూ.30లక్షల మేరకు తక్షణం అభివృద్ది పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవడంజరుగుతుందన్నారు. గత ప్రభుత్వ నిర్వాహకం వల్ల వార్డుల్లో అభివృద్ది పనులు జరగక ప్రజలు ఇబ్బందులకు గురయ్యారన్నారు. జరిగిన పనులకు కూడా బిల్లులుకాకపోవడం వల్ల గుత్తేదారులు కూడా ముందుకు రాలేకపోయారన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు సిఎంఎఫ్ఎస్ విధానినికి స్వస్తి పలికి నేరుగా కమీషన్ ద్వారా చెక్కుల రూపంలో బిల్లులు చెల్లించడానికి చర్యలు తీసుకోవడంతో అభివృద్ది పనులు వేగవంతం కానున్నాయన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాయాబజార్ లో సిఎం సహాయనిధి కింద చెక్కులు పంపిణీ చేశారు. రూరల్ మండలం ఈశ్వరమ్మ కాలనీలో సిసిరోడ్లు ప్రారంభోత్సవం చేశారు. కొత్త ఇండ్లు పంచాయతీ రెడ్డమ్మ పిండిమిషన్ వద్ద సిఎం సహాయనిధి కింద చెక్కులు పంపిణీ చేశారు. కోళ్ళబైలు వెంకటేశ్వరకాలనీ నందు సిసిరోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీళ, వివిధశాఖల అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మి జనార్ధనస్వామి ఆలయంలో ప్రత్యేన పూజలు

రామసముద్రం, జూన్ 11 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ జనార్థన స్వామి ఆలయంలో బుధవారం స్వామివారికి అభిషేకాలు ఘనంగా జరిగాయి. ఉదయాన్నే అభిషేకాలు, అర్చనలు, పలు రకాల పుష్పాలతో స్వామివారిని అలంకరణలు నిర్వహించి ఆలయ అర్చకులు కులశేఖర్, బటర్ అర్చకులు బృందం భక్తులకు స్వామిదర్శనం కల్పించి భక్తులకు స్వామిదర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పౌర్ణమి సందర్భంగా పలు ఆలయాల్లో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ పూజారులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. పలు ఆలయాల్లో భక్తులకు అన్నదానం నిర్వహించారు.

# ఏరువాక పౌర్ణమి కార్యక్రమం



ఏరువాక కార్యక్రమం ప్రారంభిస్తున్న దృశ్యం

కె.వి పల్లి జూన్ 11 ప్రభాతవార్త :

కె.వి.పల్లి మండలంలోని గ్యారంపల్లి నందు ఏరువాక పౌర్ణమిఖి కార్యక్రమము నర్వహించారు. ఈ సందర్భముగా జిల్లా వ్యవసాయాధికారి చంద్రానాయక్ మాట్లాడుతూ ఏరువాక పార్లిమిని వర్షాకాలం మొదలయ్యేటప్పుడు రైతులు నాగలిని పూజించి వ్యవసాయ పనులు ప్రారంభించాలని తెలిపారు. ఏరు అంటే నాగలి అని, ఖఏరువాకఖ అంది ముక్కె ప్రారంభం అని తెలిపారు. ఈ సంధర్భంగా వేరుశనగ విత్తనాలు కేవి. పల్లి మండలము మొత్తానికి 2340 క్వింటుళ్ళు వచ్చాయిని ప్రతి రైతు సేవా కేంద్రములలో పంపిణీని సిద్ధంగా ఉన్నాయి. రైతులు ఆధార్ కార్డు పాస్ బుక్ తో రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత సబ్సిడీపై వేరుశనగ విత్తనాలు పంపిణీ చేయబడతాయి ఈ కార్యక్రమంలో కలికిరి కేవీకే శాస్త్రవేత్తలు పీలేరు ఏడిఏ రమణ రావు ఏవో శ్రావణి రైతులు పాల్గొన్నారు.

# ఉపాధిలో లక్ష్యాలను సాధించాలి

దువ్వూరు, జూన్ 11, ప్రభాతవార్త:

23గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన లక్ష్యాలను సాధించాలని ఏపీఓ లక్ష్మీ నారాయణ, ఈసి ఇందిరా ప్రియాంక అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీలో పనిచేస్తున్న శ్రామికుల సంఖ్యను పెంచాలని తెలిపారు. అలాగే ఉపాధి హామీ ద్వారా పండ్ల తోటల ప్రోత్సాహకం, ఉద్యానవన పంటల సాగు వంటి వాటిని రైతులకు తెలియజేసి ఉపాధి ద్వారా లభించే రాయితీలను తెలియజేయాలన్నారు. ఇటీవల ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలో సీసీ రోడ్లు, స్మశానాల అభివృద్ధికి నిధులు కేటాయించారని ఆ పనులు జరిగే విధంగా చూడాలన్నారు. ఈ సమీక్షలో టెక్నికల్ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆహార సంస్థ బృందం పర్యటన



రామాపురం జూన్ 11 ప్రభాతవార్త

మండలం ఎంపీడీఓ ఆఫీస్ సభభవనంలో రైతులతో మండలంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ బాలాజీ త్రిపాఠి, అసోసియేట్ కృష మూర్తి, సౌమ్య, ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వెంకట మోహన్ హాజరు అయి మండలంలో వర్షబావ పరిస్థితి గురించి, వ్యవసాయం గురించి, దిగుబదుల గురించి, సంఘములో తీసుకొన్న అప్పులు ఏవిదంగా ఉపయోగించుకొంటున్నారు, ఏవిదంగా అప్పులు కడుతున్నారు అనే విషయాలు పైన చర్చలు చేసి మాట్లాడడం జరిగింది. వాతావరణ పరిస్థితి అనుగుణంగా ప్రకృతి వ్యవసాయం చేస్తే మంచి దిగుబడి మరియు ఖర్చులు తగ్గి తే రైతులకు మేలు జరుగుతుంది. అని తెలియజేసారు. మరియు నల్లగుట్టపల్లి, కొత్తపల్లి గ్రామంలో క్షేత్ర స్థాయి లో ఫీల్డ్స్ ను పరిశీలించి, సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. పిఎండిస్ నవధాన్యాలు సాగు గురించి, ఘన, ద్రవ జీవామృతం వాడడం వల్ల భూమికి పోసాక విలువలు పెరుగుతాయని తెలిపారు. మోడల్స్ ప్రతి ఒక్క రైతు వేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం మండల్ మాస్టర్ ట్రైనర్ మధుకర్, వెంకటరామిరెడ్డి, సుధాకర్, కదిరిన్నిషా, రెడ్డెమ్మ రైతులు, క్యాడర్స్ పాల్గొన్నారు.

# ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయాన్ని మరింత మెరుగుపరుచుకోవాలి



ప్రకృతి వ్యవసాయంతో సాగించిన పంటలను పరిశీలిస్తున్న బృందం

లక్కిరెడ్డిపల్లి జూన్ 11 ప్రభాత వార్త

ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయాన్ని మరింత మెరుగుపరుచుకోవాలని డబ్ల్యూ ఎఫ్‌సి ప్రతినిధులు బృందం ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీ బాలాజీ త్రిపాటి పేర్కొన్నారు బుధవారం మండలంలోని గాండ్లపల్లి కోనంపేట గ్రామాలలో పర్యటించి ప్రకృతి వ్యవసాయంతో సాగుచేసిన పంటలను వారు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ మార్పులు ప్రభావం పంటలు దిగుబడి ఆహార భద్రత వ్యవసాయ జీవన విధానాలపై మార్పుల ప్రభావం గురించి రైతులకు వివరించారు ప్రకృతి వ్యవసాయం ఎంతో లావుగా పాటు మానవాళి మనులకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు రసాయనిక ఎరువుల వల్ల ఆహారంలో మార్పులు జరుగుతాయని ప్రకృతి ఎరువులతో సహాయం చేసిన పంటలు ఎంతో శ్రేయస్కారమన్నారు ప్రకృతి వ్యవసాయం మార్గదర్శకాలు ప్రభుత్వం తీసుకోవాల్సిన సహాయ సహకారాలు అందిస్తామన్నారు వీడు రైతులు సద్దినం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అసోసియేట్ శ్రీకృష్ణమూర్తి సౌమ్య జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వెంకట మోహన్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో రక్తదాన శిబిరం

రాజంపేట అర్బన్, జూన్ 11 ప్రభాతవార్త

స్థానిక అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో బుధవారం కడప రిమ్స్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో జాతీయ రక్త దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్త శిబిరాన్ని అన్నమాచార్య విశ్వవిద్యాలయం ఉపకులపతి ఈ.సాయిబాబా రెడ్డి ప్రారంభించారు. రక్తదానం చేసేందుకు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఫార్మసీ విద్యార్థులు ఫార్మసీ ఉద్యోగులు ముందుకు వచ్చారు. 53 మంది రక్తదానం ఆపదలో ఉన్న వారికి తమ వంతు ప్రాణదానం చేశారని అన్నమాచార్య ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ స్వర్ణలత పేర్కొన్నారు.ఈ రక్తదాన శిబిరం సందర్భంగా డాక్టర్ జి సంధ్య, డాక్టర్ సుబశ్రీ , రాజంపేట పి పి యూనిట్ సిబ్బంది ఫార్మసీ కళాశాల విచ్చేసి కళాశాలలో రక్తదానం చేసిన విద్యార్థులు, అధ్యాపక బృందం ,ఇతర సహకార బృందం వారితో మంచి ఆరోగ్యం గురించి రక్తం అభివృద్ధికి తీసుకోవాల్సి న ఆహారాల గురించి వివరించారు.ఈ రక్తదాన కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమం అధికారి ప్రదీప్ కుమార్,ఎన్ఎస్ఎస్ బృందం, ఫార్మసీ ప్రాక్టీస్ విభాగం హెచ్ ఓ డి డాక్టర్ డి.గిరిరాజశేఖర్,డాక్టర్ ఎం.ప్రమోద్ కుమార్,ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.








రిపోర్టర్స్ కావలెను

తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

అన్నమయ్య జిల్లా

నందలూరు, ఓబులవారిపల్లె, రైల్వేకోడూరు, రాయచోటి అర్బన్

కడప జిల్లా

మైదుకూరు అర్బన్, జమ్మలమడుగు అర్బన్, మైలవరం, సికెదిన్నె, కొండాపురం

ఇంటర్వ్యూ తేదిలు : 09.06.2025 నుండి 15.06.2025 వరకు మీ పూర్తి బయోడేటాతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.

సెల్ నెం. 9848787289, 8919566086